1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 23 జూన్ 2023





పీడీఎఫ్ బియ్యం పక్కదారి

- పట్టించుకోని అధికారులు
- ఇతర జిల్లాల నుంచి నిజాంపేట శివ రైస్ మిల్లుకు సప్లై
- రీసైక్లింగ్ చేస్తూ మళ్లీ ప్రభుత్వానికి సరఫరా

నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీడీఎఫ్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నది. రైస్ మిల్లు యజమానులు డబ్బులు ఇస్తామని చెప్పి రేషన్‌కార్డుదారులకు ఆశ చూపి పీడీఎఫ్ బియ్యాన్ని తీసుకుంటున్నారు. కిలో రూ.14 చొప్పున రేషన్‌కార్డుదారుల నుంచి తీసుకొని ప్రభుత్వానికి కిలో రూ.30 చొప్పున అమ్ముతున్నారు. కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి అక్రమంగా ఆటోల ద్వారా తరలిస్తున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. శివ రైస్ మిల్లును తనిఖీ చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పటాన్‌చెరుకు సీఎం వరాల జల్లు









- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని మరోసారి దీవించండి
- పటాన్‌చెరు నియోజకవర్గానికి రూ.128 కోట్లు మంజూరు
- రెవెన్యూ డివిజన్‌గా పటాన్‌చెరు పారిశ్రామిక వాడ
- గెలిపిస్తే పటాన్ చెరు వరకు మెట్రో రైలు
- సత్వరమే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు జీవో జారీ
- రాయసముద్రం చెరువు సుందరీకరణకు హామీ
- సీఎం కేసీఆర్‌కు అడుగడుగునా ఘన స్వాగతం
- బీఆర్ఎస్ పార్టీలో జోష్ నింపిన సీఎం కేసీఆర్ పర్యటన

నవ తెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ పటాన్‌చెరు వరాల జల్లు కురిపించారు. 'మోసపోతే గోసపడతాం. మరోసారి ప్రజలు దీవించాలి. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం' అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలో రూ.200 కోట్లతో నిర్మించ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులకు గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పలు అభివృద్ధి పనుల గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లగా నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించారు. మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు వరకు మెట్రో రైల్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రూ.30 కోట్ల చొప్పున రూ.90 కోట్లు, జీహెచ్ఎంసి పరిధిలోని మూడు డివిజన్లకు రూ.10 కోట్ల చొప్పున రూ.30 కోట్లు, 55 గ్రామపంచాయతీలకు రూ.15 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. తనను ఎప్పుడూ కలిసిన మీ ఎమ్మెల్యే ప్రధానంగా పటాన్ చెరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసే వారిని.. వారి కోరికను మన్నించి అతి త్వరలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ఐటీ పరిశ్రమ ఏర్పాటు కోసం త్వరలోనే ఐటీ శాఖ మంత్రి రామారావును పంపిస్తామని తెలిపారు. రామచంద్రాపురంలోని రాయసముద్రం సుందరీకరణ, పటాన్‌చెరులో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు జీవో జారీ చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. 1994 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యేగా సదాశివరెడ్డి పనిచేసిన సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోసం పటాన్‌చెరులోని గల్లీగల్లి తిరిగామని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పటాన్‌చెరు పారిశ్రామిక వాడ నిరంతరం విద్యుత్ కోతలతో పరిశ్రమల యజమానులు, కార్మికుల ధర్నాలు చేసే పరిస్థితులు ఉండేవని, నేడు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుండే నాయకులు ప్రజలను అయోమయానికి గురి చేయడంతో పాటు లేనిపోని అపోహలు సృష్టించారన్నారు. పటాన్‌చెరులో ఎకరా భూమి రూ.30 కోట్లకు పోతుందంటే ఇది బంగారు తెలంగాణకు నిదర్శనం కాదా అన్నారు. మంత్రి హరీష్‌రావు వచ్చాక వైద్యరంగం పరుగులు పెడుతోందన్నారు. కొల్లూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 2 వేలు పటాన్ చెరు వాసులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు ఈ రోజు గొప్ప శుభదినమన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో అభివృద్ధిలో దూసుకెళ్తామని తెలిపారు. నూతన ఆసుపత్రి నిర్మాణంతో నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రి సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు డివిజన్లు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని, మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు మెట్రో రైలు పొడిగించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. సీఎం కేసీఆర్‌కు వినాయకుడి ప్రతిమ అందజేసి ఘనంగా సన్మానించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజున సభాస్థలిపై ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపానికి సీఎం కేసీఆర్ నివాళులర్పించారు.

సీఎం కేసీఆర్‌కు అడుగడుగునా ఘన స్వాగతం

పటాన్‌చెరులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శంకుస్థాపనకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు పారిశ్రామిక వాడ ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. జిన్నారం బొల్లారం గుమ్మడిదల మండలాలను నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు కార్యకర్తలు కెసిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ముత్తంగి వరకు జాతీయ రహదారి పొడవునా ప్రజలు సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. మండలంలోని చిట్కుల్ నుంచి వేలాదిగా తరలివచ్చిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు మండలంలోని కర్దనూర్ వద్ద సీఎం కేసీఆర్ వాహనంపై పూల వర్షం కురిపించారు. సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

గృహలక్ష్మి పథకం కంటితుడుపు పథకమే..





- అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్లస్థలం, ఇండ్లు ఇవ్వాలి
- రిటైర్డ్ ఎంపీడీవో హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ భర్త హస్తం ఉన్నట్లు సమాచారం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఇంటిస్థలం ఉన్నవారికి డబ్బులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గహలక్ష్మి పథకం కేవలం కంటితుడుపు చర్య అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు అందించాలని కోరుతూ నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర గురువారం జిల్లా కేంద్రమైన సిద్దిపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ గహలక్ష్మి పథకంతో నిరుపేదలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు రియలెస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై ప్రభుత్వం భూములను కాజేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే చివరకు పేదలకు జానెడు స్థలం దొరకదన్నారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇండ్లు కట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.పది లక్షలు కేటాయించాలన్నారు. గుడిసెలు లేని పేదలకు ప్రభుత్వం 100 గజాల స్థలం ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, పేదల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన బస్సు యాత్ర ఈ నెల 27న రంగారెడ్డిలో ముగుస్తుందని తెలిపారు. బస్సు యాత్ర ముగింపు లోపు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదల పట్ల సానుకూల నిర్ణయాన్ని తీసుకోవాలని, లేనిపక్షంలో ముగింపు సభలో పోరాట ప్రణాళికను సిద్ధం చేసుకుని రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు సిద్ధమవుతామని అన్నారు.

రిటైర్డ్ ఎంపీడీవో రామకష్టయ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

భూమి కబ్జాకు గురవుతుందని, ప్రభుత్వ భూమి కబ్జాదారుల చేతుల్లోకి వెళుతుందని ఆర్టీఏ ద్వారా వివరాలు అడిగిన రిటైర్డ్ ఎంపీడీవో కిష్టయ్య హత్య వెనుక ఎవరు ఉన్నా కఠినంగా శిక్షించాలని ఎస్.వీరయ్య అన్నారు. రామకిష్టయ్యను కిడ్నాప్ చేసిన అనంతరం వారి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పిటిషన్ ఇచ్చినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. రామకష్టయ్య హత్య వెనుక స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ భర్త హస్తం ఉన్నట్లు తమకు సమాచారం ఉందని వీరయ్య అన్నారు. ఈ హత్య కేసును అన్ని కోణాలలో పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించకపోతే ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు పద్మ, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రమేష్ ,వెంకటేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, రైతు సంఘం నాయకులు శోభన్ నాయక్, మీడియా కన్వీనర్ జగదీష్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి ,నాయకులు దాసరి కళావతి, గోపాలస్వామి, శశిధర్, రవికుమార్, నవీన, ఎల్లయ్య ,ప్రశాంత్, భాస్కర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-చేర్యాల

నిరుపేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే కేటాయించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రజా సంఘాల బస్సు యాత్ర చేర్యాలకు చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజా సంఘాల చేర్యాల పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బస్సు యాత్ర సారథి ఎస్.వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 26 జిల్లాలో 60 కేంద్రాల్లో పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారందరిని అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలను క్రమబద్ధీకరణ చేసి వెంటనే అమలు చేయాలని కోరారు. 2020 కంటే ముందే ఇల్లు కట్టుకుని ఉండాలనే నిబంధనలతో పాటు లబ్ధిదారుల పేరు మీద ఏదైనా ఒక ఆధారం ఉండాలనే తిరకాసు ప్రభుత్వం పెట్టిందని, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇల్లు నిర్మించుకున్న పేదలకు ఈ జీవో ప్రకారం పొందే అవకాశం లేకుండా పోతుందని, దీనివలన పేద మధ్యతరగతి ప్రజలు గూడు కోసం ఇబ్బందులు పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు, ఇతర కార్పొరేట్, రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. ప్రభుత్వ జీవోలో ఉన్న అస్పష్ట నిబంధనలు తొలగించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక డిమాండ్ చేస్తుందన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా కొడుతూ హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ భూములలో పక్కా ఇల్లు నిర్మాణం చేసుకున్న వారందరికీ ఇంటి పట్టాలతో పాటు ఇంటి నంబరు, కరెంట్ మీటర్, వాటర్ కనెక్షన్లు రోడ్ల నిర్మాణం తో పాటు గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు నక్కల యాదవ రెడ్డి, దాసరి కళావతి, శెట్టిపల్లి సత్తిరెడ్డి,బద్దిపడగ కృష్ణారెడ్డి, ఆముదాల నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, కొంగరి వెంకట మావో, రాళ్ల బండి నాగరాజు, బండ కింది అరుణ్ కుమార్, ఆలేటి యాదగిరి, సనాది భాస్కర్, పోలోజు శ్రీహరి, ఇప్పకాల శోభ, ఆముదాల రంజిత్ రెడ్డి, మల్యాని ఎల్లయ్య, బోయిని మల్లేశం, శ్రీనివాసరెడ్డి, బక్కెల్లి బాలకిషన్, మేడిపల్లి చందు, నాగపురి కనకయ్య, గంధాల బాలు, యాదగిరి, ఎజాస్, ఉల్లంపల్లి నరసవ్వ, సాయిలు, కాటం రాములు, బోదాస్ మల్లయ్య, ఇప్పకాయల రాములు, మేకల కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే చేయాలి

- అనర్హుల పేర్లు తొలగించాలి
- డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో అర్హులందరికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని, మొదటి ప్రాధాన్యతగా గతంలో పట్టాలున్న వారిని సమగ్రంగా సర్వే నిర్వహించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గజ్వేల్‌లో అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ సర్వే సమగ్రంగా జరగలేదని, మరణించిన వారి పేర్లు, ఒక కుటుంబంలో ముగ్గురికి, నలుగురికి ప్రతి నెలా ఇంటి కిరాయిలకు ఆదాయం వచ్చే వారికి, మూడు నాలుగు అంతస్తుల బిల్డింగ్ ఉన్నవారికి, సొంత భూములు, ఆస్తులు పేర్లు ఎంపిక చేశారని అన్నారు. గతంలో సర్టిఫికెట్ ఇచ్చి ఇల్లు లేని వారికి మాత్రం జాబితాలో పేర్లు లేవన్నారు. గజ్వేల్ పట్టణ జనాభా కనుగుణంగా 5 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం పేదల మధ్య కొట్లాట పెట్టిందన్నారు గజ్వేల్ లో కనీసంగా ఇంటి కిరాయిలు రూ.3 వేల నుంచి రూ.8 వేల వరకు ఉన్నాయన్నారు. పేదలు భార్యాభర్తలిద్దరూ కాయ కష్టాలు చేసి 40 శాతం ఇంటి కిరాయిలు మాత్రమే కడుతున్నారని అన్నారు. కుటుంబ ఖర్చులకు సరిపడక ప్రతినెల అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. 20 ఏళ్లుగా గజ్వేల్ పట్టణంలో ఇండ్లకు కోసం నిరీక్షణ చేసిన జాబితాలో మాత్రం పేర్లు రావడంలేదని తెలిపారు. పేదల బతుకులు ప్రభుత్వం రోడ్డు పాలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకపోతే మేమే ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రంగారెడ్డి డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ నాయకులు పద్మ ,నర్సింలు, మహేందర్ శ్రీనివాస్, లక్ష్మి, కవిత, బాసయ్య వెంకట చారి, రాము సుక్కయ్య ఉస్మాన్ మహమూద తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి



నవతెలంగాణ-మెదక్ రూరల్

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని, కేసీఆర్ ప్రతి కార్యక్రమం అమరులను తలచుకునే మొదలు పెడతారని మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో తెలంగాణ అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, సంస్మరణ తీర్మానం చేయుటకు జిల్లా ప్రజా పరిషద్ అధ్యక్షురాలు హేమలతా శేఖర్ గౌడ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ప్రజా పరిషద్ సమావేశంలో వెల్దుర్తి జెడ్పిటిసి రమేష్ గౌడ్ అమరుల సంస్మరణ తీర్మానం ప్రవేశపెట్టగా నర్సాపూర్ జెడ్పిటిసి బబ్యా నాయక్ బలపరచగా సభ ఆమోదించింది. ఈ సందర్భంగా అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 12 మంది అమరుల కుటుంబాలను శాలువాతో సన్మానించారు. అంతకుముందు చిన్న శంకరంపేట్‌లో అమరుల స్థూపం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జిల్లా పరిషద్ సీఈఓ వెంకట శైలేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాంతా చారి వంటి ఎందరో విద్యార్థులు అసులుబాసారన్నారు. ఏ ఆశయ సాధన కోసం బలిదానాలు చేశారో ఆ దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తూ ఆదర్శంగా నిలిచిందన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలనే రాష్ట్ర కెసిఆర్ సచివాలయానికి సమీపంలో స్మృతి జ్యోతి వెలిగిస్తున్నారని, వారి త్యాగాలు , ఆత్మా జ్యోతి రూపంలో చిరస్థాయిగా ఉంటుందన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. తప్పక అమరుల ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



నవతెలంగాణ-చేర్యాల

రైతులు కష్టపడి పండించిన పంటలకు ఉత్పత్తి ఖర్చులు కంటే తక్కువగా మద్దతు ధరలు ప్రకటించి రైతాంగాన్ని మోడీ ప్రభుత్వం మళ్లీ మోసం చేస్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం శోభన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల్లో ఒక్కటంటే ఒక్క పంటకు కూడా సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రామాణికాల్లో ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారకాల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సాగు ఖర్చులు రైతన్నకు గుదిబండగా మారాయని, వర్షాలు, ఇతర ప్రకృతి విపత్తులు మోసుకొచ్చే నష్టాలు చెప్పనలవికావని, ఇ-క్రాప్ వంటి డిజిటల్ చిక్కుముడులతో పంటలకు అందాల్సిన బీమా సైతం అందకుండా కోట్లాది ప్రీమియం సొమ్ము కార్పొరేట్ గల్లాపెట్టెల లో చేరుతోందే తప్ప అన్నదాతకు ఊరడింపు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విత్త సంస్థల నుంచి రుణసాయం కూడా ఎండమావిలో నీటిచెమ్మ తీరునే తలపిస్తోందని, కష్టాల సుడిగుండంలో చిక్కుకున్న రైతన్నకు నామమాత్రపు ఎంఎస్‌పితో ప్రోత్సాహం దక్కకపోగా కన్నీరే మిగులుతోందని ఆవేదన వ్యక్తంం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలు రైతులను ప్రత్యేకించి చిన్న, సన్నకారు రైతులను పచ్చి దగాకు గురి చేస్తున్నాయని విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను వంచించడం కంటే దేశద్రోహం ఉండదన్నారు. మోడీ సర్కార్ ఇప్పటికైనా స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రకారం ఎంఎస్పి ప్రకటించి చట్టబద్ధం చేయాలని పదేపదే ఇదే ద్రోహానికి ఒడిగడుతున్న బిజెపిని సాగనంపేందుకు సాగుదార్లంతా సిద్ధం కావాలన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నక్కల యావ రెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, అముదాల నర్సిరెడ్డి, బేజారి మల్లారెడ్డి, సార్ల యాదయ్య, పుట్ట అంజయ్య, గూడ వెంకటరెడ్డి,దాసరి బాలస్వామి, పొనుగోటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ప్రజా ప్రతినిధులు ఎక్కడ?

అర్బన్ మండల సర్వసభ్య సమావేశానికి 10 మంది మాత్రమే హాజరు



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం సిద్దిపేట అర్బన్ మండల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుండగా మధ్యాహ్నం 12 అయినా కూడా నలుగురు ఎంపీటీసీలు, ఒక్క సర్పంచ్ మినహాయిస్తే ఒక్కరు కూడా హాజరు కాలేదు. మండల అధికారుల విషయానికొస్తే ముగ్గురు నలుగురు అధికారులు మాత్రమే హాజరయ్యారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ప్రజాప్రతినిధులు అధికారులు డుమ్మా కొట్టడం వెనుక ఆంతర్యం ఏమిటని మండల కార్యాలయానికి వచ్చిన పలువురు గుసగుసలాడుకోవడం కనిపించింది. అమరవీరులంటే చులకన అయిపోయారనే వాదన వినబడింది. కొందరు అధికారులు ప్రజాప్రతినిధులతో ఎంపీడీవో శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎల్లం అమరవీరుల చిత్రపటాలకు నివాళి అర్పించి కార్యక్రమాన్ని ముగించారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి




నవ తెలంగాణ-మద్దూరు

వానకాలం రైతుబంధు కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏవో రామకృష్ణ విలేకర్లకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంబంధించి రైతుబంధు కోసం ఈనెల 16 జూన్ 2023 వరకు కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు, ఈనెల 26 లోపు ఏఈఓ లకు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లతో రైతు బంధు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు,

నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి



నవ తెలంగాణ మెదక్ టౌన్ : మెదక్ పట్టణ కేంద్రంలో మొదట విడుత పంపిణీలో అవకతవకలు జరగయి అందుకే నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ బసవరాజు అన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఈ విషయమై ఆయన మాట్లాడుతూ గతంలో పిల్లి కోటల్ లో ఇండ్ల స్థలాల గురించి సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించినప్పుడు అక్కడ పేదలకు అప్పుడున్న గవర్నమెంట్ పేదలకు పట్టా సర్టిఫికెట్లు ఇస్తే ఇప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ పట్టా సర్టిఫికెట్లన్నీ తీసుకొని అక్కడనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని చెప్పి పట్టా సర్టిఫికెట్లని తీసుకొని ఇప్పటివరకు అర్హులైన ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని ఆయన అన్నారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి గృహలక్ష్మి కింద ఏదైతే స్కీం పెడుతున్నారో ఆ స్కీం అర్హులైన పేదలందరికీ అందే విధంగా చూడాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జులై మూడవ తేదీన ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల గురించి కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి, నాయకులు రాజు రెడ్డి, ఇండ్ల స్థలాల పోరాట సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం

- పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్ చెరు

పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణ స్వాగతం పలికారు. రామచంద్రపురం మండలం కొల్లూరులో డబుల్ బెడ్ రూమ్ ప్రారంభోత్సవం నీలం ముదిరాజ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కెసిఆర్ నీలం మధు తో మాట్లాడారు. అనంతరం మండలంలోని కర్దనూరు గ్రామం వద్ద కు భారీగా తరలివచ్చిన ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు ముఖ్యమంత్రి వాహనంపై పూల వర్షం కురిపించారు.

మండలానికి 30 పడకల ఆసుపత్రి, మోడల్ స్కూల్, ఐటిఐ, జూనియర్ కళాశాల, గిడ్డంగుల మంజూరు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ - గుమ్మడిదల: గుమ్మడిదల మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, మోడల్ స్కూల్, ఐటిఐ, జూనియర్ కళాశాల, రైతుల కోసం గిడ్డంగుల,తో పాటు వివిధ సమస్యల పరిష్కారానికి మంజూరి ఇవ్వాలంని పటాన్ చెరువులో 200 పడకల ఆసుపత్రి భూమి పూజ శంకుస్థాపనకు విచ్చేసినటువంటి సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎంపీపీ సద్ది ప్రవీణా మాట్లాడుతూ గుమ్మడిదలను నూతన మండలం గా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని కొనియాడారు మండలంలోని పైన తెలిపిన ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామాల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభం

- ఆరుగు లబ్ధిదారులకు పట్టాల పంపిణీ
- ఒకే ప్రాంగణంలో 15,660 ఇండ్లు
- ఆసియాలోనే అతిపెద్ద సామాజిక గృహ సముదాయం





నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఆసియాలోనే అతిపెద్ద సామాజిక గృహ సముదాయం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసిస్తున్న పేదల కోసం నిర్మించిన కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మించారు. 15,660 లబ్దిదారులకుగాను ఆరుగురికి ముఖ్యమంత్రి పట్టాలను అందజేశారు. సుమారు రూ.1355 కోట్లతో 11 అంతస్తుల్లో 15,660 ఇండ్లను అత్యున్నత ప్రమాణాలతో ఆసియాలోనే అతిపెద్ద సామాజిక సముదాయం మోడల్ టౌన్షిప్‌లో 145.5 ఎకరాల్లో నిర్మించారు. ఈ సముదాయంలో ఒక్కో ఇంటి విస్తీర్ణం 580 చదరపు అడుగులు 117 బ్లాక్‌లలో నిర్మించారు. మౌలిక వసతుల కల్పనలతో కలిపి ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ.8.65 లక్షలు ఖర్చు చేశారు. మొత్తం 7,09,718 దరఖాస్తులు రాగా అందులో 3,54,967 దరఖాస్తులు సరైనవని అధికారులు గుర్తించారు. ఇందులో గ్రేటర్ పరిధిలోని కొల్లూరు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతమందికి కేటాయిస్తారనేది స్పష్టత రాలేదు. లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తి స్థాయిలో కాలేదని అధికారులు చెబుతున్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన సుజాత, కేతావత్ కీర్తి, కొండాపూర్ ప్రాంతానికి చెందిన శారద, లింగంపల్లికి చెందిన దేవి, పటాన్చెరు పట్టణానికి చెందిన ఆసియా బేగం, రేణుకకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. కొల్లూరు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేసీఆర్ నగర్ గా నామకరణం చేశారు. ఇందులో సకల సౌకర్యాలు ఉండేలా మార్కెట్, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణం, దుకాణాలు, దేవాలయాలు, స్మశాన వాటిక సదుపాయాలను కల్పించారు. ఆరుగురు లబ్దిదారులు గురువారం ఇంట్లో పూజలు నిర్వహించి గృహప్రవేశం సైతం చేశారు. మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు గాంధీ, బాల్క సుమన్, కృష్ణారావు, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతా కుమారి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి వివిధ శాఖల ఉన్నతాధికారులు, కలెక్టర్ శరత్ తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలితా సోమిరెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారుల్లో స్థానికులు లేకపోవడంపై విమర్శలు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పూర్తిస్థాయి జరిగనప్పటికీ సీఎం కేసీఆర్ ప్రారంభోత్సవం రోజు ఎంపిక చేసిన ఆరుగురు లబ్ధిదారుల్లో స్థానికులు లేకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. రామచంద్రాపురం ప్రాంతంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో కొల్లూరు ఉన్నప్పటికీ లబ్ధిదారుల్లో ఈ ప్రాంతానికి చెందిన ఒక్కరికీ కూడా సీఎం చేతుల మీదుగా పట్టాలను అందజేయకపోవడంపై స్థానిక నాయకులు, ప్రజలు, సొంత పార్టీ బీఆర్ఎస్ నాయకులు సైతం కాస్త అసహనానికి గురయ్యారు. స్థానికులకు అధిక శాతం ఇండ్లు కేటాయించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. పక్కనే ఉన్న పటాన్చెరు పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు పట్టాలు అందించినప్పటికీ కనీసం ఒకరికైనా రామచంద్రాపురం ప్రాంతం నుండి ఎంపిక చేయకపోవడంపై మతలబ్ ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ నాయకుల హౌస్ అరెస్ట్

రామచంద్రాపురం ప్రాంతానికి చెందిన పేదలకు కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అధిక శాతం ఇవ్వాలని లేని ఎడల సీఎం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ఉదయాన్నే హౌస్ అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు శ్యామ్ రావు, ప్రభాకర్ రెడ్డి, రాజు, రవీందర్, కౌన్సిలర్ భరత్ తదితరులను ఉదయాన్నే వారి ఇంటికి వెళ్లి హౌస్ అరెస్ట్ చేసి బయటకు రాకుండా నిర్బంధించారు.

ఢిల్లీ పబ్లిక్ సెకండరీ స్కూల్లో అధిక ఫీజులు తగ్గించాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఢిల్లీ పబ్లిక్ సెకండరీ స్కూల్లో అధిక ఫీజులు తగ్గించాలని కోరుతూ ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో స్కూల్ ముందు గురువారం ధర్నా చేశారు. అనంతరం మండల విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఫసల్ వాది గ్రామ శివారులో ఉన్న ఢిల్లీ పబ్లిక్ సెకండరీ స్కూల్ యజమాన్యం జీవో నెంబర్ 1,9,46, ప్రకారం ఫీజులు తీసుకోకుండా ఇష్టానుసారంగా దండుకుంటున్నారు అంతేకాకుండా అడ్మిషన్, రిజిస్ట్రేషన్ ఫీజు పేరుతో వసుల్లకు పాల్పడుతున్నారు అని ఆరోపించారు. ఫీజులు పెంచాలన్న పేరెంట్స్ కమిటీ ఆమోదానికి పెట్టిన తర్వాతనే ఫీజులు పెంచుకోవాలని అన్నారు. కాబట్టి ఇలా అక్రమంగా ఫీజులు దండుకుంటున్న పాఠశాలపై మండల అధికారులు పర్యవేక్షణ చేసి తల్లిదండ్రులతో మాట్లాడి సమాచారం తీసుకొని అడ్డగోలుగా వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకొని సీజ్ చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ ఉపాధ్యక్షులు సతీష్, సహాయ కార్యదర్శి వాణి, శీను, ప్రవీణ్ తదితరులున్నారు.

జోగిపేటలో సీఎం కేసీఆర్ ప్లెక్సీ దహనం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణం లోనీ హనుమాన్ చౌరస్తా లో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకులు దహనం చేసి, రాస్తారోకో నిర్వహించారు. అంతకుముం దు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇన్చార్జి సుధాకర్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్టిబాబు,మల్లేష్,వినయ్,ప్రవీణ్,మహేష్ గౌడ్, నాగరాజ్, సంగమేశ్వర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో టి.ఎస్.హెచ్.డి.సి చైర్మన్ చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు పంపిణీ చేశారు. సదాశివపేట మండలం సూరారం గ్రామానికి చెందిన హలేమాభీ కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల 50వేల విలువ చేసే చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు అంజయేయులు ,సుధాకర్ , సలువుద్దీన్ తదితరు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలనే పణంగా పెట్టిన అమరుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలి దశ జరిగిన ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అమరుడైన బసంత్ పూర్ ఇషాంత్ రెడ్డి, కోతి బి గ్రామానికి చెందిన లక్ష్మణ్ యాదవ్ ఇంటికి వెళ్లి ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇశాంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ జయదేవ్, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహియుద్దిన్, ఇప్పేపల్లి పిఎసిఎస్ చైర్మన్ దాసరి మాచందర్, మొగుడంపల్లి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు బంగారు సురేష్, మాజీ కౌన్సిలర్ బండి మోహన్, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, రాంచందర్, వరాలు, సత్యం ముదిరాజ్, లక్ష్మీకాంత్, రవి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అధికార పార్టీకి రోజులు దగ్గరపడ్డాయి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి



నవతెలంగాణ-పుల్కల్

గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రన్ని పాలిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలను వెతికి తీసే జర్నలిస్టులపై ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఆయన అనుచరులు జర్నలిస్టులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయని, కబ్జాలు చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధి చేయడంలో ఎందుకు లేదని మండిపడ్డారు. అందోల్ నియోజకవర్గాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ చేసిన పనులే నేటికీ గుర్తుండిపోయేలా ఉన్నాయన్నారు. ఇప్పుడున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అందోల్ నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, శిఖం భూములను కబ్జాలు చేయడమే కాకుండా ప్రభుత్వ పథకాల్లో అందోల్ ఎమ్మెల్యే కమీషన్లు తీసుకుంటూ రూ.వందల కోట్లు వెనకేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతిని ఎండగడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి .దుర్గయ్య .అంజయ్య బోయిని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్ సిడిఆర్ మండల అధ్యక్షులు విక్రమ్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్ యూత్ మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ సాజిద్ గ్రామ అధ్యక్షులు మన్నె విట్టల్ ఉపాధ్యక్షులు చాకలి భాస్కర్ గ్రామ మైనార్టీ ఉపాధ్యక్షులు యండి. రజాక్ అలీ . ఎండి ఫయాజ్ ఎండి ఇస్మాయిల్ .ముది మాణిక్యం గ్రామ సర్పంచ్ పడమటి అరుణ యాదగిరి పాల్గొన్నారు.

సీఎం సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పటాన్చెరులో ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా జరిగిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి భారీగా నాయకులు తరలి వెళ్లారు. రామచంద్రాపురం పట్టణం లోని లక్ష్మీ గార్డెన్స్ లో ఉదయాన్నే బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో గుమిగూడి అక్కడి నుండి డప్పు వాయిద్యాలతో, బాణాసంచా లు కాలుస్తూ భారీ కానువాయితో పటాన్చెరులోని ముఖ్యమంత్రి సభ ప్రాంగణం వద్దకు భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.నాయకులు పరమేష్ యాదవ్, గోవింద్ ఐలేష్, నరసింహ, బూన్, రాణి మరియు రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెటల్‌కుంటలో ఘనంగా శతాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో మెటల్‌కుంట గ్రామంలో గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. మెటల్‌కుంట సర్పంచ్ పీటర్ రాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు అమరవీరులకు నివాళులర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాలకు సహకరించిన సర్పంచులు , అధికారులకు ఎంపిడిఓ వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అమరవీరుడు ఇశాంత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలతో వేసి నివాళులర్పించారు. ఎంపీపీ అంజమ్మ వైస్ ఎంపీపీ గౌసొద్దిన్, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, స్పెషలాఫీసర్ రాఘవరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సాబేర్ హుస్సేన్, మండల నాయకులు నరసింహారెడ్డి, అబ్దుల్ రహీం, ఎంపీడీవో కార్యాలయ అధికారులు శ్రీనివాస్ జోషి తదితరులు ఉన్నారు.

పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు



నవతెలంగాణ-కంది

పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం బేగంపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ మండలంలో అర్హులకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలన్నారు. మండల కేంద్రంలో, ఆరుట్ల గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు ఇవ్వాలన్నారు. స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థలమున్నవారికి రూ.5 లక్షలు ఇవ్వాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నెల 25న సంగారెడ్డికి వస్తున్న బస్సు జాతను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంతోష, సుజాత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పుల్లూరి ప్రకాష్‌కు గౌరవ డాక్టరేట్



నవతెలంగాణ-సంగారెడ్డి

వరల్డ్ హెల్త్ యూనివర్సిటీ డబ్ల్యూహెచ్‌యు చికాగో అమెరికా అంతర్జాతీయ మెడికల్ న్యూట్రిషన్ అండ్ ఇరిడాలజీ సదస్సులో భాగంగా హైదరాబాద్ బిఎం బిర్లా సైన్స్ మ్యూజియంలోని భారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గుడ్ సమారిటన్ థియోలాజికల్ అంతర్జాతీయ యూనివర్సిటీ అంతర్జాతీయ మనం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన గౌరవ డాక్టరేట్ అవార్డుల ప్రదానోత్సవం లో సంగారెడ్డికి చెందిన సామాజిక సేవా కార్యకర్త పుల్లూరి ప్రకాష్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డ్‌ను వరల్డ్ హెల్త్ యూనివర్సిటీ డీన్, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ, అమెరికా అధ్యక్షుడు డా.రామకృష్ణ షా, బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ గారల చేతుల మీదుగా అందజేశారు. అవార్డ్ రావడానికి సేవా కార్యక్రమాలలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

అక్రమంగా చేపలను పట్టుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జాడి మల్కాపూర్‌లోని చెరువులో అక్రమంగా చేపలను తరలిస్తున్న వారిని అడ్డుకున్నందుకు ముదిరాజ్లపై దాడి చేయడం హేయమైన చర్య అని ముదిరాజ్ సంఘం నాయకులు బరువు దత్తాత్రేయ అన్నారు. గురువారం మొగుడంపల్లి మండలం జాడిమల్కా పూర్ గ్రామంలో ఉన్న చెరువులపై అక్రమంగా చేపలను తరలిస్తున్నందుకు అడిగిన వారిపై దాడులకు దిగిన వారిపై చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో జాడి మాల్కపూర్ గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు, కార్యద ర్శి బాగన్న, శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీఓలకు ఫిర్యాదు అందజేశారు.

బొల్లారంలో సంపర్క్ అభియాన్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఐడిఎబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని పాత బస్తీలో బీజేపీ ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా సీనియర్ నేత టీ.రవీందర్ రెడ్డి గురువారం ఉదయం నుంచి మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరితో 9090902024 ఫోన్‌తో మిస్ కాల్ చేయించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి, లక్ష్మణ్ స్వామి, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

తెల్లాపూర్ ప్రాంతం వారికి ఎక్కువ ఇండ్లు కేటాయించాలి

- సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం సమర్పించిన మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి



నవతెలంగాణ-రామచంద్రాపురం

నూతనంగా నిర్మించిన కొల్లూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రాంతానికి చెందిన నిరుపేదలకు అధిక శాతం కేటాయించాలని కోరుతూ గురువారం కొల్లూర్ డబుల్ బెడ్ రూమ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలితా సోమిరెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ లలిత మాట్లాడుతూ కొల్లూరు డబుల్ బెడ్రూం ఇండ్ల లో ఈ ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎక్కువ సంఖ్యలో ఇండ్లు కేటాయించాలని అదే విధంగా ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్, తెల్లాపూర్ వనం చెరువు సుందరీ కరణకు నిధులు మరియు రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లను అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.

స్వరాష్ట్రంలో అనుకున్న అభివృద్ధి జరగలే

నవతెలంగాణ - ఝరాసంగం

నాటి ఉమ్మడి రాష్ట్రం నుండి అనేకమంది అమరవీరుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ స్వరాష్ట్రంలో అనుకున్నంత అభివృద్ధి జరగలేదని ఎంపీపీ కటిక దేవదాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 22 నుండి గురువారం వరకు నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి సమావేశ మందిరంలో నిర్వహించారు. రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధనకు అసువులు బాసిన అమరవీరుల త్యాగాలపై ఏర్పడ్డ రాష్ట్రంలో అమరవీరుల కుటుంబాలకు ఆదుకోలేని ప్రభుత్వం ఇది అని, కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో కేవలం ఒకే కుటుంబం లబ్ది పొందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లన్న పాటిల్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శంకర్ పాటిల్, ఎంపీడీవో సుజాత, సూపరింటెంట్ మారుతి విట్టోభ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


కోహీర్‌లో దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-కోహీర్

మండల పరిధిలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమరవీరులకు ఎంపీడీవో సుజాత నాయక్ గురువారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ షాకీర్ హలి ఉపాధి హామీ పథకం ఏపీవో సుదర్శన్ వ్యవసాయ అధికారి నవీన్ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
శుక్రవారం 23 జూన్ 2023



రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

2023 జూన్ 16లోగా భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి రైతు రైతు బందు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జూన్ నెలలో భూములు కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు రైతు బందుకోసం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆన్‌లైన్ చేయించుకోవాలని తెలిపారు. రైతులు భూమి పట్టా పాస్ పుస్తకంతో పాటు ఆదార్ కార్డు, బ్యాంకు పట్టా పాస్ పుస్తకం జత చేసి స్థానిక వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రదాన మంత్రి కిసాన్ యోజన పథకంకై రైతులు ఈకేవైసి చేయించుకోవాలని, ఈకేవైసి చేయించుకోని రైతులకు డబ్బులు జమకావన్నారు. రైతులు తప్పని సరిగా ఈకేవైసి చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీతరవిముదిరాజ్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వికాలాంగులు ఉచిత పాస్‌కు దరఖాస్తు చేసుకోవాలి



మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

అర్హులైన వికాలంగులు ఉచిత బస్ పాస్‌లకై దరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్ పేర్కొన్నారు. గురువారం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికాలాంగులు సదరం సర్టిఫికేట్‌ను పొంది ఉన్న వారు అర్హులన్నారు. ఈ నెల 26న మండల కార్యాలయం వద్ద మొబైల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్టు అర్హులైన వికాలాంగులు ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు వారికి అవగాహన కల్పించి పాస్‌లను పొందేవిదంగా చూడాలని తెలిపారు. ఉచిత బస్‌పాస్‌కై దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ ఒరిజినల్, జిరాక్స్, ఆదార్ కార్డు ఒరిజినల్, జిరాక్స్, పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో హజరుకావాలని సూచించారు.

ద మాస్టర్ మైండ్ ప్రైవేట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

ఫైర్ సేఫ్టీ లేకుండా, ఫ్యాకల్టీ లేకుండా బుక్స్, యూనిఫామ్, అమ్ముతున్న స్కూల్ యజమాన్యం

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

జిల్లాలో జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రైవేట్ స్కూల్స్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ అన్నారు. ఈ మేరకు మెదక్ ఎంఇవో కార్యాలయంలో రాజేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంబగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న ద మాస్టర్ మైండ్ స్కూల్ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోకుండా ఆఫీస్‌లో కుర్చీలకే అంకితమయ్యారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ప్రకారం 25% ఉచితంగా విద్య అందించడం లేదని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. మూడవ తరగతి ఫీజు రూ.30 వేల నుంచి 8వ తరగతి ఫీజు రూ.60 వేల ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. గుట్టు చప్పుడు కాకుండా ఫ్యాకల్టీ లేని టీచర్లను పెట్టుకుని స్కూల్స్ నడిపిస్తున్నారని, ఫిట్నెస్ లేని బస్సులను నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్, బుక్స్, స్పోర్ట్స్, టైలు స్కూల్లోనే అమ్ముతున్నారన్నారు. ప్రైవేట్ స్కూళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నప్పటికీ పర్మిషన్ తీసుకున్నారా లేదా అని పర్యవేక్షణ చేయకుండా అధికారులు మాత్రం కుర్చీలకే పరిమితమవుతున్నారన్నారు. నోటీస్ బోర్డ్ లో ఫీజుల నియామక పత్రం వేయకుండా ఇష్టానుసారంగా ఫీజులతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అన్ని ప్రైవేట్ స్కూళ్లలో పర్యవేక్షణ చేసి విరుద్ధంగా నడుస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంఇవో ఆఫీస్ ముట్టడి చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు ఎంపికైన కాట్రోత్ అంకిత్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థి కాట్రోక్ అంకిత్ నవోదయ విద్యాలయం (వర్గల్)కు ఎంపియ్యారు. గురువారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి అంకిత్‌కు పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు మెతుకు పరమేశ్వర్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి నవోదయ విద్యాలయంకు ఎంపికైనందుకు ఎంతో సంతోషంగా ఉందని, పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను విద్యార్థులు చక్కగా చదువుకొని మరింత ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సమత , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-నిజాంపేట

ఆయుష్మాన్ భారత్ హెల్త్‌లో భాగంగా మండలంలో హెల్త్ కార్డులను అందజేస్తున్నట్లు ఎంఎల్ హెచ్ పి సంధ్య తెలిపారు. ఈ హెల్త్ కార్డు కొరకై ఆధార్ కార్డుతో లింక్ ఉన్న ఫోన్ నెంబర్‌ను తీసుకొని వచ్చి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకొని. హెల్త్ కార్డు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలోఆశా వర్కర్లు అనిత, బాలమణి, లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట, సీతారాంపూర్ గ్రామాల్లో గురువారం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాధవి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాగేష్ గౌడ్, నాయకులు మల్లేష్, శ్రీకాంత్ చారి, మధు, తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో సేవలు అందించడం అభినందనీయం



ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల

నవతెలంగాణ- కొల్చారం

సేవా దృక్పథంతో సామాజిక సేవలు అందించడం అభినందనీయమని కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌లు అన్నారు. గురువారం కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్ బండి సుజాత రమేష్ ఆద్వర్యంలో గ్రామ పంచాయతీకి వైకుంఠ రథాన్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు ముప్పిడి నాగమణి జ్ఞాపకార్థం వారి కుమారుడు ముప్పిడి కృష్ణ రూ.1లక్ష, ముప్పిడి వెంకటేశం రూ.20 వేలు, కీర్తిశేషులు మాలే కృష్ణమూర్తి, మహంకాళి శ్రీమన్నారాయణ, జ్ఞాపకార్థం వారి కుమారులు అదేవిధంగా ముప్పిడి శ్రీనివాస్, కామిని శ్రీనివాస్ మహంకాళి నాగరాజు, ప్రకాష్, గంపల రాజు, మహంకాళి విశ్వనాథం రూ.10 వేలు, కొవ్వూరి శ్రీనివాస్, మునిగల లక్ష్మయ్య, నిజాంపురం ప్రభాకర్ రూ.5వేల చొప్పున సహాయంతో మొత్తంగా రెండు లక్షల విలువచేసే వైకుంఠరథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం దాతలను స్థానిక సర్పంచ్ బండి సుజాత రమేష్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంచర్ల నాగరాజు, బచ్చన్ గారి సత్య గౌడ్, రాజా గౌడ్, చిట్కుల సురేష్, కొమ్ముల రవీందర్ గౌడ్, గాండ్ల కృష్ణ, పాడెపు నారాయణ, ఉసికె సుధాకర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాలె రమేష్ గంపల నవీన్ కామిని శ్రీనివాస్, కామిని ప్రభాకర్, ముప్పిడి వేణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన సర్పంచ్



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండలం జప్తి శివునూర్ గ్రామంలో గ్రామ వార్డు సభ్యుడు ఎండీ. నయీముద్దిన్ అనారోగ్యాన్ని గురై చికిత్స చేయించు కున్న నేపథ్యంలో ఆయనకు రూ. 34 వేల సీఎంఆర్ఎ చెక్కును అందజేశారు. గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ షరీఫ్ షేక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుజాత శంకర్, గ్రామ సర్పంచ్ షరీఫ్ షేక్‌లు నయీముద్దిన్‌కు చెక్కును అందజేశారు.

బస్సులో నుంచి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు

నవ తెలంగాణ-నర్సాపూర్

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన శివ్వంపేట మండల కేంద్రంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ పట్టణానికి చెందిన జాకీర్ గూడూరులో ఉన్న తన బంధువుల దగ్గరికి వచ్చి తూప్రాన్ వెళ్లడానికి గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా డ్రైవర్ బస్సును సడెన్‌గా ముందుకు తీయడంతో జాకీర్ కింద పడటంతో అతని ఎడమ కాలుపై నుంచి బస్సు వెళ్లడంతో జాకీర్ కాలు విరిగి తీవ్రంగా రక్తస్రావం జరిగింది. తీవ్రంగా గాయపడిన జాకీర్‌ను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి ఆర్టీసీ బస్సు డ్రైవరే కారణమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం













నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఎందరో అమరుల త్యాగ ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని వారి ఆశయాల సాధనలోనే రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల నివాలి దినోత్సవాన్ని పురస్కరించుకుని మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తేనే ప్రజల బతుకులు బాగుపడతాయనే లక్ష్యంతో ఆ నాడు కేసీఆర్ సకలజనుల సమ్మెతో ప్రజలకు ఏకతాటిపైకి తీసుకువచ్చి కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో 14 సంవత్సరాలు పోరాటం చేసి కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్నామని తెలిపారు. కేసీఆర్ ఆమరణ నిహార దీక్ష చేపట్టినప్పటికి కేంద్రం అంగీకరించదనే బెంగతో ఆ నాడు వారి ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. తల్లులు కూడా ఆ అమ్మలు ఇంకా ఎంతో మందికి మేలు జరుగుతుందనే ఆశయంతో ముందుకు వచ్చారన్నారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చి పోయినయి కాని మంచి చేయలేదని తెలంగాణ వచ్చిన తరువాత మన కరెంటు, మన నీల్లు, రైతు బందు, రైతు బందు, పట్టణ, పల్లె ప్రగతి కార్యక్రమాలను బాగుచేసుకున్నామన్నారు. 2014 కంటే ముందు పల్లెలు ఎలా ఉండేవో రాష్ట్రం వచ్చిన తరువాత పల్లెలు ఎలా మారాయో చూడాలని తెలిపారు. అలాగే అమర వీరుల కుటుంబాలు బాగుపడాలనే లక్ష్యంతో వారి కుటుంబాలకు పది లక్షల రూపాయలను ఇచ్చి ఆదుకున్నట్టు తెలిపారు. అమరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్ర వచ్చిందని వారి ఆశయ సాదనకోసం అనేక సంక్షేమ పథకాలతో పేద వాడికి అందజేస్తూ ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, శివ్వంపేట పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, పురం మహేశ్వర్ ముదిరాజ్, నాయకులు పురం రవిముదిరాజ్, వైస్ ఎంపీఎపీ యంజాల విఠల్‌రెడ్డి, పొట్టోల్ల వెంకట్‌గౌడ్, గ్రామ సర్పంచ్ పూల అర్జున్, కాళ్ళాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, నాగభూషణం, నారాగౌడ్, కాయితమ్మలతో పాటు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు విజయవంతం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను విజయవంతం చేసినందుకు అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసిలు నాయకులు ప్రతి ఒక్కరికి ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ అభినందనలు తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో బాగంగా అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని స్థానిక ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలకు కట్టుబడి అందరు కూడా ప్రతి రోజు కార్యక్రమాలను ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరిరెడ్డి, తహశీల్దార్ భిక్షపతి, ఎంపీవో లక్ష్మి నర్సింలు, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ఎంపీటీసి లతా వెంకట్‌గౌడ్, సర్పంచ్ నాగభూషణంలతో పాటు మండలంలోని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

సమైఖ్య ఆంధ్ర పాలనలో వివక్షతకు గురవుతున్నామని, స్వరాష్ట్రం సిద్దిస్తే తెలంగాణ కష్టాలన్నీ తొలగిపోతాయని భావించి మాప్రాణాలనైన అర్పిస్తాం - తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటామని తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ కూడ మర్చిపోలేమని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరిరోజైన గురువారం అమరవీరుల సంస్మరణార్థం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. మొదట తెలంగాణ అమరవీరులకు సభ ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ త్యాగమూర్తుల ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశ్యంతోనే అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు.

ప్రతి ఎంపీటీసీకి రూ.5 లక్షల నిధులు

సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఆదేశాలతో ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో శివ్వంపేట మండలంలోని ప్రతి ఎంపీటీసీ సభ్యునికి రూ.5 లక్షల నిధులు మంజూరైనట్లు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తెలిపారు. అందుకు సంబందించిన ప్రొసీడింగ్ కాపీలను సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఎంపీడీఓ నవీన్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి చేతులమీదుగా అందజేశారు.

గూడూరు ఎరుకలి భాగ్యమ్మకు ఉద్యోగ నియామకం

తెలంగాణ అమరవీరుల సంస్మరణ కోసం ఏర్పాటు చేసిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో గతంలో మరణించిన పంచాయతీ కార్యదర్శి గూడూరు గ్రామానికి చెందిన కుతాడి అశోక్ భార్య కుతాడి భాగ్యమ్మకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆదేశానుసారం మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా ఉద్యోగ నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీఓ నవీన్ కుమార్,ఎస్ఐ రవికాంత్ రావు, ఆర్డబ్ల్యూఎస్ డిఈఈ కిషన్, ఎంపీపీ కార్యాలయ సూపరింటెంట్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జీవన్, సర్పంచులు పత్రాల శ్రీనివాస్ గౌడ్, బాలమణి నరేందర్, అశోక్ రెడ్డి, పణిశశాంక్ శర్మ, ఎంపీటీసీలు ఇందిరా శ్రీనివాస్, దశరథ, వాణి రాంమోహన్ రెడ్డి, లక్ష్మీ కుమార్, డాక్టర్ సాయిసౌమ్య, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోఎంపీపీ సిద్ధ రాములు, డిఎల్పిఓ రాజేంద్రప్రసాద్, ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం అమరుల సంస్కరణ తీర్మానం చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 నుంచి 22 తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించామ న్నారు..చివరి రోజున తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళు లు అర్పించడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రాజేందర్, ఎంపీటీసీలు బాల్రెడ్డి, లహరి రెడ్డి, సురేష్, సొసైటీ చైర్మన్ బాపు రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ వినయ్, కిష్టారెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా గురువారం మండల పరిధిలోని శెట్టిపల్లి కలాం హైస్కూల్ ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా అమర వీరులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. శెట్టిపల్లి సర్పంచ్ లతా శ్రీనివాస్ గౌడ్‌తో పాటు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని ఎంపీపీ మంజుల, జడ్పీటీసీ మేఘాల అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని, నాటి ఉద్యమంలో అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేడు స్వరాష్ట్ర ఫలాలు మనం అనుభవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీవో మహిపాల్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్, మండల వ్యవసాయదికారి స్వేత కుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం సభ ప్రాంగణంలో అమరుల కోసం రెండు నిమిషాలు అధికారులు, ప్రజాప్రతినిధులు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరులకు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఐకెపి ఎపిఎం లక్ష్మీ నరసమ్మ, ఎంపీ ఓ, ఏపీవో, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, శ్రీశైలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు కాదు దగా ఉత్సవాలు

- దశాబ్ది ఉత్సావాల పేరిట ప్రజాధనం వృధా
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి
- దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారో
- ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం







నవ తెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరట బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేసిందని. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డిలు మండిపడ్డారు .తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా రాస్తారో కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని, ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ,రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డిలు మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని వృధా చేసిందే తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలుగా కనిపించలేదని .కేవలం బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంల నిర్వహించారన్నారు. ప్రజల్లో ఉనికిని కోల్పోతున్నామన్న భయంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహించిందన్నారు. ఎన్ని చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారు ధీమా వ్యక్తం చేశారు .అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు మల్లేశం, శ్రీనివాసరావు, సుదర్శన్ గౌడ్, కిష్టయ్య, మల్లేష్ గౌడ్, నరసింహారెడ్డి , నారాయణరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గుప్తా, సురేష్ నాయక్, హకీం, అశోక్ గౌడ్, మణిదీప్, రిజ్వాల్, ఆనంద్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ-నార్సింగి

ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నవి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కావని, దగా ఉత్సవాలనీ మెదక్ జిల్లా డీసీసీ నాయకులు ఈరప్ప యాదగిరి యాదవ్ అన్నారు. నార్సింగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సంక్షేమం ఆకాంక్షలకు, అమరవీరుల త్యాగాలకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమరవీరుల త్యాగాలను రాష్ట్రం ఏర్పాటు చేసిన సోనియా గాంధీని విస్మరించారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, రుణమాఫీ లేవని ఇంతవరకు జరిగిన దాదాపు అన్ని పరీక్షలలో ప్రశ్నాపత్రాలు లీకేజీలు జరిగాయన్నారు. దీనివల్ల యువకుల భవిష్యత్తు అంధకారమైందన్నారు. కేవలం తనకు వచ్చే 30% వాటా కోసమే వివిధ భవనాల నిర్మాణాలు చేపడుతున్నారని మండిపడ్డారు. హరితహారంలో నాటిన చెట్లు పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయని, పక్షులకు జంతువులకు పనికిరాని పండ్ల చెట్లను నాటుతూ అటవీ సంపద పెరిగిందని చాటుకోవడం హాస్యాస్పదమన్నారు. రేషన్ బియ్యం, పింఛన్లకు వేలిముద్రలు తీసుకుంటున్నారని, రైతు బంధుకు మాత్రం వేలిముద్రలు అవసరం రాకపోవడం బినామీ భూస్వాముల ఖాతాలలో డబ్బులు నేరుగా జమ చేయడానికేనని ఆయన మండిపడ్డారు. ధరణి పేరుతో ప్రభుత్వ భూములను కార్పోరేట్లకు కట్టబెడుతూ ఆ భూములకు రైతుబంధు అందిస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, కేవలం ఓటు బ్యాంకును కాపాడుకోవడం కోసమే దళిత బంధు, బీసీ బంధు లాంటి పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో తమ ప్రభుత్వం కచ్చితంగా ఏర్పడుతుందని ఏర్పడిన వెంటనే వరంగల్ రైతు డిక్లరేషన్, అన్ని వర్గాలకు మేలు చేసే సంక్షేమ పథకాలను అమలు పరుస్తామని ఈ సందర్భంగా మెదక్ జిల్లా డిసీసీ నాయకులు ఈరప్ప యాదగిరి యాదవ్ అన్నారు.

ర్యాలీకి తరలివెళ్లిన మండల నాయకులు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారని, దానికి నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్యం రావు ఠాక్రేల పిలుపు మేరకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాకలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నార్సింగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మైనార్టీ అధ్యక్షుడు రఫీఖ్ , ఫిషర్మేన్ అధ్యక్షుడు సుధాకర్, నర్సంపల్లి పట్టణ అధ్యక్షుడు అన్వర్, సీనియర్ నాయకులు వుబ్బరిగల రవీందర్, పైతరి బాబు, ఉడుత శంకర్, నారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారుల పని విధానంపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు







నవ తెలంగాణ-వెల్దుర్తి

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు ఈ సర్వసభ్య సమావేశానికి ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాలకు సంబంధించిన అధికారులు పూర్తి నివేదికలతో వచ్చి పని విధానాలను చర్చించి అర్థమయ్యే రీతిలో వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఉన్నప్పటికీ ఏ అధికారి సరైన సమాధానం లేక తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని అధికారులపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు వర్షాకాలం మొదలై 15 రోజులు గడుస్తున్నా పొలాల్లో వేలాడుతున్న వైర్లకు సపోర్టు స్తంభాలు ఏర్పాటు చేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని చెరువు తూములు లీకేజై నీరు వృధా పోతుంటే ఇప్పటివరకు పట్టించుకోకపోవడం ప్రజలకు రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తున్నారని ఇరిగేషన్ అధికారిపై మండిపడ్డారు ఏ అధికారి కూడా చిత్తశుద్ధితో పనిచేసిన దాఖలాలు లేవని ప్రజలచేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో బంగారు తెలంగాణ సాధించామని చెప్తున్న ప్రజాప్రతినిధులకు అధికారుల నుంచి ఎదురు ప్రశ్నిస్తే ఏమని సమాధానం చెబుతామని వారన్నారు. ఆయకట్టు నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ఇరిగేషన్ అధికారులపై ఎంపిటిసి మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య ఆరోగ్యశాఖ ఫారెస్ట్ శాఖ అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. తహసీల్దార్ నాగవర్ధన్ నూతనంగా ఆధార్ లింక్ సెంటర్ లేనందున కలెక్టర్ సిఫారి చేసి ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు ఆయా శాఖ ల అధికారులు బాధ్యతయుతంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.

నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి ఎంపిపి చిందం సబిత రవీందర్ అధ్యక్షతన ఎంపిపి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానపురం కృష్ణా రెడ్డి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు తమ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చారు. జప్తి శివునూర్ గ్రామ సర్పంచ్ తమ గ్రామంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని తెలుపగా ఎలక్ట్రిక్ ఏఈ సి.హెచ్. స్వామీ మాట్లాడుతూ మండలం మొత్తంలో పన్నెండు వందల కరెంటు స్తంభాలు అవసరం ఉండగా, కేవలం డెబ్భై స్తంభాలు మాత్రమే వచ్చాయని, దాని వల్ల సమస్యలు వస్తున్నాయని, తక్షణ చర్యగా లైన్మెన్‌తో మాట్లాడి వైర్లు బిగిస్తామని, స్తంభాలు వచ్చాక అవసరమైన చోట స్తంభాలు ఏర్పాటు చేస్తామన్నారు. నర్సంపల్లి సర్పంచ్ భారతమ్మ గ్రామ పంచాయితీ కార్యాలయం నిర్మాణం కొరకు కరెంటు బుడ్డి అడ్డుగా ఉందని, దానిని తరలించాలని కోరగా ఎలక్ట్రిక్ ఏఈ సిబ్బందిని పంపి వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఏఈ స్వామీ మాట్లాడుతూ ప్రజలందరూ విద్యుత్తు మీటర్లు తీసుకోవాలని, తద్వారా కరెంటు చోర్యం జరగకుండా వారిలో చైతన్యం తేవాలని గ్రామాల సర్పంచులను కోరారు. సమావేశంలో వివిధ గ్రామాల వారు సమస్యలను అధికారుల దృష్టికి తేగా, ఆయా శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని ఎంపిపి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిపి సబితతో పాటు జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, నార్సింగి తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఓ ఆనంద మేరీ, ఎంపిపి సతీష్, ఎంపీటీసీ సత్యనారాయణ, నార్సింగి సర్పంచ్ ఎల్లం అశోక్ గుప్తా, జప్తి శివునూర్ సర్పంచ్ షరీఫ్ షేక్, శంఖాపూర్ సర్పంచ్ సుజాత శ్రీనివాస్, నర్సంపల్లి సర్పంచ్ భారతమ్మ, శేరిపల్లి ఎంపీటీసీ సంతోష, వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో స్వీపర్‌ను నియమించాలి



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి సిపిఎస్ పాఠశాలలో స్కావెంజర్ స్వీపర్ ను నియమించాలని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వినతి పత్రం అందజేసినట్లు ఎంపీటీసీ చెట్క్యారి కళ్యాణి కమలాకర్ యాదవ్ తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో కరోనా పేరుచెప్పి, ఆర్థిక భారం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం స్వీపర్లను తొలగించడం జరిగిందని ఆమె తెలిపారు, జాలపల్లి పాఠశాలలో గత 8 సంత్సరాలుగా పనిచేస్తున్న నర్మెట రేణుకాను దాతల సహకారంతో రెండు సంత్సరాలు పాఠశాలకు స్కాంవెంజర్‌గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విద్య సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్కావెంజర్ల ఏర్పాటు గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడంతో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మాజీ సర్పంచ్ బూర గంగాధర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తో తెలంగాణ అభివృద్ధి సాధ్యం



- విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు సంభారపు నాగరాజు

నవతెలంగాణ-దౌల్తా బాద్: సీఎం కేసీఆర్ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంబరపు నాగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని మాచిన్ పల్లి గ్రామంలో విద్యార్థి, యువత సన్నాహక సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామ కమిటీలను వేగవంతం చేశామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందన్నారు. అందులో భాగంగానే మన మండలంలో విద్యార్థి కమిటీలను వేయటం జరుగుతుందని ఆయన సూచించారు. స్వరాష్ట్ర ఏర్పడ్డ తర్వాత కేజీ టు పీజీ, కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్, కాకతీయ , రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు లాంటి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ అందించి యువతను చైతన్య పరిచే క్రమంలో కేసీఆర్ పెద్దన్న పాత్ర పోషిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాచిన్ పల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు నాగభూషణం, నవీన్, ప్రశాంత్, మామిళ్ల నాగరాజు గ్రామ యువత పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే ప్రజా సంక్షేమం

- హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజల సంక్షేమ గుర్తుకు వస్తుందని, ప్రజల్ని మభ్య పెట్టి ఓట్లు దండుకునేందుకు కేసీఆర్ పథకాలు తీసుకు వస్తున్నాడని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి విమర్శించారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల పేరిట దగా చేస్తున్నారని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేసీఆర్ వైఫల్యాలను ఎండగడుతూ కరపత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ దళిత బంధు హుజూరాబాద్ ఉప ఎన్నికకే పరిమితమైందన్నారు. బీసీ బంధు పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. మాయమాటలు చెప్పి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. తెలంగాణ ప్రజలకు ఎం ఉద్ధరించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారని ప్రశ్నించారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య, ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, పోడు పట్టాలు, రైతు రుణ మాఫీ, మైనార్టీలకు, ఎస్సీ, ఎస్టీలకు 12 % రిజర్వేషన్లు హామీలు అమలు ఏమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నీళ్లు, నిధులు, నియామకాలు మనకు దక్కుతాయనుకొని ఆశతో ఉన్న తెలంగాణ ప్రజానీకానికి నిరాశే ఎదురైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగ మూర్తి, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, కౌన్సిలర్ లు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలను దగా చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలను దగా చేస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు తెలంగాణ దినోత్సవ దగా అనే కార్యక్రమాన్ని గజ్వేల్‌లో చేపట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని , గజ్వేల్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒరగబెట్టిందేమీ లేదని ఆయన విమర్శించారు. అమరుల కుటుంబాలను పట్టించుకోలేదన్నారు. అమరుల త్యాగ ఫలితం, ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడంతో కేసీఆర్ కుటుంబం రాజ్యమేలుతుందన్నారు. 2023లో జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారం రాగానే ముందుగా అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని ఆయన చెప్పారు. అమరవీరుల దినోత్సవం చేసే హక్కు కేసిఆర్‌కు లేదని ఆయన అన్నారు. స్థానిక కోట మైసమ్మ నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, నాయకులు రాజు, రాములు, శ్రీనివాసు, నరేందర్ రెడ్డి, ముత్యాలు, ఆంజనేయులు, రంగారెడ్డి, మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, వహీద్ ఖాన్, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, పర్వూరు రాజు, శ్రీధర్, విట్టల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ కూలడంతో చెల్లాచెదురైన ధాన్యం బస్తాలు

- రక్షణ కరువైనా పట్టించుకునే నాథుడు లేదు
- మండల కేంద్రంలోని రైస్ మిల్ వద్ద దుస్థితి



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వార ప్రజలకు బియ్యం అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగి కాలంలో కొనుగోలు కేంద్రాలేర్పాటు చేసి రైతుల వద్ద నుంచి వరిధాన్యం కొనుగోళ్ల చేసి అయా రైస్ మిల్లులకు కేటాయించి తరలించింది. కేటాయించిన వరిధాన్యానికి మిల్లర్లు రక్షణ కల్పించడంలో అలసత్వం వహిస్తున్నా అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బుధవారం కురిసిన తేలికపాటి వర్షానికి మండల కేంద్రంలోని రైస్ మిల్ ప్రహరీ కూలిపోయి..మిల్‌కు ప్రభుత్వం కేటాయించిన వరిధాన్యం బస్తాలు చెల్లాచెదురుగా పడిపోయిన దుస్థితి నెలకొంది. దీంతో రైస్ మిల్ నిర్వహాకులపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వేల కోట్ల నిధులు కేటాయించి రైతుల నుంచి కొనుగోలు చేసిన వరిధాన్యానికి రక్షణ కరువైందని పలువురు వాపోతున్నారు. మిల్లులకు కేటాయించిన వరిధాన్యాన్ని మిల్ యాజమానుల ఇష్టానుసారానికి వదిలేస్తూ సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకుండా వాటి వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మిల్లుల్లో నిల్వ చేసిన వరిధాన్యంపై సంబధిత అధికారులు ఇప్పటికైనా పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీ శరభేశ్వర ఆలయ పాలకమండలి నియామకం


- నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో పురాతన ప్రాచీన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శరబెశ్వర దేవాలయం నూతన పాలక మండలిని మంత్రి హరీశ్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం భక్తులతో కిటకిటలాడే సిద్ధిపేట శ్రీ శరబెశ్వర ఆలయం నూతన పాలక మండలి ఏర్పాటు కావడం చాలా సంతోషంగా ఉన్నదని, ఈ సందర్భంగా పాలక వర్గాన్ని అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు. శాశ్వత పాలకమండలి చైర్మన్‌గా గట్టు పల్లి రాజేశ్వర శర్మ, సభ్యులుగా గందే ఎల్లేశం, పెరక నాగరాజు, బిజ్జ అనిత, లుక్కా నాగరాజు, బేజాగాం మల్లేశం, చింత చందు, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఆలయ పూజారి కొరిడి శశి కుమార్ శర్మ ఉంటారని తెలిపారు.

ఓటరు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు తప్పుల సవరణ చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. గురువారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. సిద్దన్నపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి పంచాయతీ కార్యదర్శి రవి, నాయకులు భాస్కర్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు భవాని, లావణ్య, ఆశా వర్కర్ చంద్రకళ, గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, గ్రామస్తులు, రాంరెడ్డి, దుర్గయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలతోనే తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్























నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అమరుల త్యాగాలతోనే తెలంగాణ స్వరాష్ట్ర కళా సహకారమైందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన అమరుల సంస్మరణ సభకు హాజరయ్యారు. తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను గుర్తుచేసుకొని స్మరించుకోవడం మన అందరి కర్తవ్యమన్నారు. అమరుల స్మరణతోనే పాలన మొదలైందన్నారు. అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని, అమరుల ఆశయ సాధనకై తెలంగాణ పౌర సమాజం అందరం పునరంకితం కావాలన్నారు. సీఎం కేసీఆర్ అధ్యక్షతన దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలుపుకోవాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరుల త్యాగాలు మరువలేనివని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట తెలంగాణ అమరవీరులకు మున్సిపల్ చైర్మన్ రజిత వెంకన్న, పాలకవర్గం ఘనంగా నివాళులులర్పించారు. అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు చేపట్టడం గర్వంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ సాధించుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సుంకే రాజమల్లయ్య, వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత, కౌన్సిలర్‌లు బోజు రమాదేవి రవీందర్, పేరుక భాగ్యరెడ్డి, వాళ్ల సుప్రజ, రవీందర్, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని మద్దూరు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభను ఏర్పాటు చేశారు, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివన్నారు, ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, తహసిల్దార్ భూపతి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు గుజ్జుకు సమ్మయ్య, నందన బోయిన నర్సింలు, బోప్ప కనకమ్మ నాగయ్య, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

దేశానికి దారిచూపే ఒక దీపస్తంభంగా తెలంగాణను నిలుపుతున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో అమరవీరుల స్థూప చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులను గుండెల్లో పెట్టుకున్నారన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల సేవలో పునరంకితం అవుతూ వివిధ సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అమరుల ఆశయాలే స్ఫూర్తిగా దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడుతున్న విషయాన్ని వారు స్పష్టంచేశారు. తొమ్మిదేళ్ల ప్రగతిని ముందుకు తీసికెళ్తు ప్రజల భాగస్వామ్యంతో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలను చేపట్టి స్వల్పకాలంలోనే అభివృద్ధికి బలమైన పునాది వేసి దేశానికే ఆదర్శంగా రాష్ట్రం ముందు వరుసలో ఉందని అన్నారు. వెలకట్టలేని తెలంగాణ అమరుల త్యాగాలను తరతరాలు గుర్తుంచుకునేలా త్యాగాలకు నిలువెత్తు రూపంగా అమరజ్యోతిని ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, సెక్రటరీ జాన్వెస్లీ, స్థానిక కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు బాస్కర్ రెడ్డి, మతిన్, యాదగిరి, బాలకిషన్, బాబు యాదవ్, నర్సింలు, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, మార్కెట్ సిబ్బంది రైతులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయంలో అమరుల సంస్మరణ సభ సమావేశం నిర్వహించారు. అమరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమరుల త్యాగాలను ప్రజలకు తెలియజేశారు. ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి తల్లి శాంతమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. జోహార్ విద్యార్థి అమరవీలకు జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటి చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, అధికారులు, గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆచార్య జయ శంకర్, అమరుల చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, ప్రజలు గురువారం పూలమాలలు వేసి నివాలర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరడైన వానరాశి కనుకయ్యను మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు స్మరించుకుని ఘన నివాలులర్పించారు. అనంతరం కనుకయ్య కుటుంబ సభ్యురాలు లచ్చవ్వను సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీటీసీ గుభిరే శారద, గ్రామ పంచాయతీ సిబ్బంది శాలువ కప్పి సన్మానం చేశారు. వార్డ్ సభ్యులు, మాజీ ఎఎంసీ చైర్మన్ అక్కరవేణీ పోచయ్య, పంచాయితీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అమరవీరులను స్మరించుకుంటూ 2 నిమిషాలపాటు మౌనం పాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. అనంతరం మున్సిపల్‌లో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తూ ఈ నెల పదవీ విరమణ చేస్తున్న బొమ్మల సత్తమ్మ, పుట్ల కనకవ్వలను పాలక వర్గం శాలువాతో సన్మానించారు. కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా, అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణ రంగాధంపల్లి చౌరస్తాలో గల అమరవీరుల స్తూపం వద్ద ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరులకు మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు పులామాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, పట్టణ కౌన్సిలర్లు వంగ రేణుక తిరుమల్ రెడ్డి, నాయకం లక్ష్మణ్, సుందర్, మల్లికార్జున్, కో-అప్షన్ సభ్యులు మేరా సత్తన్న, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ సుదీర్ఘ ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు వెలకట్టలేనివని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెంకట్రావుపేటలో గ్రామ సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేషం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆమరుల స్మారక దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూప చిత్రానికి పూలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సమిధలైన వారి కుటుంబాలకు సీఎం కేసీఆర్ అండగా నిలిచారన్నారు. రూ.10 లక్షల ఆర్థిక సహాయం, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇళ్లు,చదువు లకు ప్రోత్సాహం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అమరుల త్యాగాలకు స్ఫూర్తిగా సచివాలయం ఎదురుగా అమరుల చైతన్య దీప్తిని ఏర్పాటు చేశారని తెలిపారు. అంతకు ముందు మౌనం పాటించి అమరులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి నర్సింగ రావు, అంగన్వాడీ టీచర్లు వీణ, స్వప్న, జ్యోతి, ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మి సీఏలు సుధ, బుజ్జి, గ్రామ పంచాయతీ కార్మికులు కృష్ణ, చంద్రయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తొలి దశ మలి దశలో తమ ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను గుర్తుకు చేసుకున్నారు. ఈ నాటి మన బంగారు తెలంగాణ పౌరులందరు వారిని స్మరించుకోవడం మనందరి కనీస బాధ్యతగా తెలియచేశారు. కళాశాల పీజీ విద్యార్థి భాస్కర్ తయారు చేసిన అమర వీరుల సంస్మరణ స్థూపం వద్ద విద్యార్థులు, అధ్యాపకులు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి రావు, అధ్యాపకులు డాక్టర్ రమేశ్ బాబు, విజయ భాస్కర్ రెడ్డి, రామచంద్రం, డాక్టర్ భవాని, డాక్టర్ కవిత, బాలరాజు, మార్కండేయ, లక్ష్మీ నర్సయ్య, రాజు బోధనేతర సిబ్బంది ఓం ప్రకాష్, విష్ణు, నగేష్, జబ్బర్, మతీన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపాల్:

తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమాలలో అమర వీరుల పోరాటం, సీఎం కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి, ఎంతోమంది త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదముతో 1969 తొలి దశ ఉద్యమం నుంచి 2001 మలిదశ ఉద్యమం మొదలుకొని 2014 తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేంతవరకు ఎంతోమంది త్యాగ ఫలితంగా ఎంతో మంది అమరుల ప్రాణాలు త్యాగాల తోటే ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజలు ఉద్యోగులు యువకులు, విద్యార్థులు, సబ్బండవర్ణాలు, ఉద్యమంలో పాల్గొని పోరాటం చేస్తేనే రాష్ట్ర ఏర్పడిందన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి జ్ఞాపకార్థమే సీఎం కేసీఆర్ సచివాలయం ఎదురుగా అమరవీరుల స్థూపాన్ని నిర్మించారన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, తహసిల్దార్ ఉమారాణి, ఎంపీఓ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్, సర్పంచులు మౌనిక రాజిరెడ్డి, ప్రవీణ్, స్వామి, మౌలానా, ఎంపీటీసీలు ప్రభాకర్, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ పోరులో అమరుల చేసిన ప్రాణా త్యాగాలు మరవలేనివని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమ్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ.. గురువారం దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ వనితా భూమిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరులైన వారికి ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరుల పాత్ర కీలకమన్నారు. తెలంగాణలో అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా తగిన గౌరవం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్, కౌన్సిలర్లు దేవుని లలిత, లుంక రాజవ్వ , ఏంగారి స్వప్న , ఆస సులోచన , ఇల్లందుల శ్రీనివాస్, దివిటి కనకయ్య, నంద్యాల శ్రీజ , దుబ్బాక బాలకిషన్ ,పులి గారి కల్పన ,కో ఆప్షన్ సభ్యులు, తదితరులు ఉన్నారు

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- మర్కుక్ సర్వసభ్య సమావేశం
- అధికారుల నిర్లక్ష్యంపై సర్వసభ్య సమావేశంలో సర్పంచుల ఆగ్రహం





నవతెలంగాణ-మర్కుక్

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ అన్నారు. గురువారం మర్కుక్ మండల సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ పాండు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో చివరి రోజు తెలంగాణ అమరుల దినోత్సవంలో భాగంగా అమరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో మండలంలోని ఆయా గ్రామాల్లో పెండింగ్‌లో పనులను అభివృద్ధి పనులను టెండర్లు పిలిచి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ నిధులు ఉన్న గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడం లేదని అధికారుల తీరుపై ఫోరం మండలాధ్యక్షులు, వర్ధరాజ్ పూర్ సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు రూ.4 కోట్ల నిధులు ఉన్న టెండర్లు పిలిచి పనులు చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి వేల కోట్లు నిధులు మంజూరు చేస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు జరగడం లేదని సభాదృష్టికి తెచ్చారు. పంచాయతీ రాజ్ శాఖ ఏఈ, డీఈ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామ రైతుల పొలాల వద్ద విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని రైతులు ప్రమాదానికి గురై అవకాశం ఉందని విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం లేదన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి మాట్లాడుతూ పాములపర్తి ఇప్పలగూడెం మధ్యలో ఉన్న పటేల్ కుంట ను నింపడం లేదని, ఆ కుంటను నింపే విధంగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రతి గ్రామంలోని చెరువు, కుంటలను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని గత సర్వసభ సమావేశంలో చెపుతున్న మర్కుక్ తహశీల్దార్, సర్వేయర్, ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆ సహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో ప్రవీణ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసిలు కృష్ణయాదవ్, గోలి నరేందర్, ధనలక్ష్మి, తుమ్మల లక్ష్మీ నర్సమ్మ, సర్పంచులు ప్రవీణ్, భాగ్యలక్ష్మీ, స్వరూప, ఏవో నాగేందర్ రెడ్డి, ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, డా.స్వర్ణ దీపా, వివిధ ఏఈలు సుదీర్, తిర్మల్ రెడ్డి, ధన్ రాజ్, శ్రీనివాస్, శ్రీలత, పాషా, ఎంపీవో రాజలింగం, ఈసీ రాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జ్యోతి, ఏపీఎం ఆనంద్, ఎంపీడివో కార్యాలయ సిబ్బంది ప్రభాకర్, జగన్, నర్సింలు, తదితరులున్నారు.



సాదాసీదాగా సర్వ సభ్య సమావేశం



నవతెలంగాణ - చిన్నకోడూరు

అమర వీరుల ఆత్మ త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆలోచన విధానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చిన్నకోడూరు ఎంపిపి ఉపాధ్యక్షులు కీసరి పాపయ్య అన్నారు. ఎంపిపి ఉపాధ్యక్షులు కీసరి పాపయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ముందుగా అమర వీరుల స్థూపం ఫ్లెక్సీకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి ,సంక్షేమ పథకాలలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రైతు సంక్షేమం కోసం రైతు భీమా రైతు బంధు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. మంత్రి హరీష్ రావు నాయకత్వంలో చిన్న కోడూరు మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపిటిసిల పోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని పార్టీ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్న బీఆర్ఎస్ సర్కార్



నవ తెలంగాణ - సిద్దిపేట

దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ, వచ్చే ఎన్నికల కోసం పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ,ప్రజా సంక్షేమాన్ని ,అభివృద్ధిని పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ కల్లూరి నరసయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, యూత్ కాంగ్రెస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, గుండు కాడి నరేష్, చిన్న మహేందర్, జయంత్, గొల్లపల్లి బాబు, అజయ్, బర్ల స్వామి, బాపురెడ్డి, రాజు, కనకయ్య, రాజమల్లు, కమలాకర్ రమేష్, ఎల్లయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన పూజల హరికృష్ణ



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ పార్టీ పరిస్థితి ల పై చర్చించినామని, సిద్దిపేట లో కాంగ్రెస్ పార్టీ జెండా ఏగురువేయలి అని, అందరు కష్ట పడి పని చేయాలిని రేవంత్ రెడ్డి సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గోపి కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు రితేష్, సృజన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బాలమల్లును ఓదార్చిన ప్రముఖులు



నవ తెలంగాణ -గజ్వేల్

తెలంగాణ పరిశ్రమల శాఖ చైర్మన్ గ్యాదర్ బాలమల్లు తల్లి గాదరి బాలమని అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. నవతెలంగాణ రీజనల్ మేనేజర్ రేవంత్ కుమార్, జెడ్పిటిసి పంగ మల్లేశం సిద్దిపేటలోని వారి ఇంటికి వెళ్లి ఓదార్చారు. ఇట్టి కార్యక్రమంలో రాయపోల్ జడ్పిటిసి యాదగిరి. కొమురవెల్లి జడ్పీటీసీ సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం సహకారంతోనే తెలంగాణ అభివృద్ధి



నవ తెలంగాణ - సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి పనులు నడుస్తున్నా యని బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల సుపరిపాలన విజయాలకు గుర్తుగా మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా గురువారం సిద్దిపేట లోని 158, జిల్లా ఉపాధ్యక్షుడు తోడుపునూరి వెంకటేశం పట్టణంలోని 94వ బూతులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి సిద్దిపేట నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావు, బీజేవైఎం నాయకులు నీలం దినేష్ పటేల్, పాసికంటి నరేష్, సేల్వార్ రాజ్, దీపక్ , మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే పట్టణాల అభివృద్ధి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల తోనే పట్టణల అభివృద్ధి జరుగుతుందని బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని 9,10,11 వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటి ప్రచారం చేపట్టారు. పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, నాయకులు పోలోజు రాజేందర్, బొప్పిశెట్టి భీమేశ్వర్, బోడిగే వెంకటేష్, రామ్, అశాడపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం బయ్యారం పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు 70 నాణ్యత గల వాటర్ బాటిళ్లను గురువారం అందజేశారు. కార్యక్రంలో గ్రామ వార్డు సభ్యులు అల్లం కాస్సా రెడ్డి, ముత్తాగౌని బిక్షపతి గౌడ్, కుమ్మరి రాములు, కో-ఆప్షన్ కారింగుల శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొలిచేలిమి కుమార్, మండల్ విద్యార్థి విభాగం అధ్యక్షులు పంగ మోహన్ బాబు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, మరియు మైసని మల్లయ్య, బడికెల తిరుపతి, తలారి భాస్కర్, వేముల మహిపాల్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ముత్రాజ్‌పల్లిలో ఇంటింటికి బిజెపి



నవ తెలంగాణ- గజ్వేల్

తొమ్మిదేళ్ల ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన విజయాలకు గుర్తుగా జన్ సంపర్క్ అభియాన్ స్ఫూర్తితో రాష్ట్ర బిజెపి శాఖ ఇచ్చిన పిలుపు మేరకు గడప గడపకు బిజెపి లో భాగంగా గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 17వ వార్డు 194 పోలింగ్ బూత్ లో కుటుంబాలను కలిసి మోడీ పరిపాలన సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివ కుమార్, బిజెపి గజ్వేల్ అసెంబ్లీ విస్తారక్ అనూష్ యాదవ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెడియాలా శ్రీనివాస్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మైస విజయ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ మన్నే శేఖర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఆర్యే యాదవ్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ నవీన్, ఎస్సీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీది ప్రశాంత్ బూత్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు





జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నారని, కూలీ చేసే మహిళ నుంచి ఐఏఎస్ మహిళ వరకు సంతోషంగా ఉన్నారని జెడ్పి చైర్‌పర్సన్ రోజా శర్మ అన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల దినోత్సవం సందర్భంగా జెడ్పి సర్వసభ్య సమావేశంలో తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. 2 నిమిషాలు మౌనం పాటించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో అసువులు బాసిన అమరుల ఆశయ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారి సేవలను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఎం కేసీఆర్ నేత్రుత్వంలో 9 సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి సాధించామని అన్నారు. ఈ నెల 2 నుండి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, రాష్ట్ర మంత్రి హరీశ్ రావు నేతృత్వంలో జిల్లాలో దశబ్ది ఉత్సవాల ద్వారా ప్రజలకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరించామన్నారు. వ్యవసాయము, విద్య, వైద్యము ఇలా అన్ని రంగాలలో ప్రగతి సాధించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరును తెచ్చుకొని దేశంలో పంటల ఉత్పత్తిలో రెండో స్థానంలో నిలిచామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1002 రెసిడెన్షియల్ విద్యాసంస్థల ద్వారా విద్యాబోధన చేస్తున్నామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం, ఆరోగ్య%శీ%, సంక్షేమం, భద్రత, విద్యా, విద్యుత్, వైద్యం, సాగు, త్రాగునీరు, మౌలిక వసతులు కల్పనలో తెలంగాణా అమరుల త్యాగాల పాత్ర ఎంతో ఉందన్నారు. వారి త్యాగాలను అందరూ గుర్తుంచుకోవాలనీ అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీశ్‌రావు మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మనమందరం భాగస్వాములం కావడం మన అదృష్టమన్నారు. జడ్పిటిసిలు మల్లేశం, శ్రీహరి, యాదగిరి, కవిత, మంగ ,సుధాకర్ లు మాట్లాడుతూ అమరుల త్యాగాలను మనము గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి త్యాగాలను గుర్తించి సీఎం కేసీఆర్ ఆ కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. అనంతరం మద్దూర్ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కొండల్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ దయ వల్లనే రాష్ట్రం ఏర్పడిందని, మీ వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఉసిగొల్పడం వల్లనే కొంతమంది, అమరులు అయ్యారని అన్నారు. దశాబ్ది ఉత్సవాల ముసుగులో మీ మ్యానిఫెస్టోను ప్రచారం చేస్తున్నారని అనడంతో ఇతర జడ్పిటిసిలు కలగ చేసుకోవడంతో కొంతసేపు వారి మధ్య వాగ్ వివాదం జరిగింది. దీంతో ఆయన బైకట్ చేసి వెళ్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ ర్సన్ మాట్లాడుతూ మంచి వాతావరణం లో అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటున్న సమయంలో ఆ జడ్పిటిసి అలా మాట్లాడడం, బైకట్ చేయడాన్ని ఆయన విధేయతకే వదిలేస్తున్నామనీ అన్నారు. ఈ సమావేశానికి ఎంపీపీలు ఒక్కరు కూడా హాజరు కాలేదు. కార్యక్రమంలో జెడ్పిటిసిలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రం

నవ తెలంగాణ కొండపాక

అమరుల త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జడ్పీ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలను జిల్లా అధికార యంత్రాంగం సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, హుస్నాబాద్ శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్ లతో కలిసి జిల్లాలోని 19 మంది అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జెడ్ పి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరులను స్మరించుకోవాలనే కేసీఆర్ ఆలోచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అమరుల త్యాగాలను గుర్తుంచుకోవాల్సిన అవసరం చాలా ఉంది అని అన్నారు తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబాలను తలుచుకుంటే బాధగా ఉంది. వారి కుటుంబాల కు కెసిఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటు అండగా నిలుస్తుంది అని తెలిపారు ఎన్ని కష్టాలు ఎదురైన వాటిని అధికమించి సాధించవచ్చునడానికి ఉదాహరణ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్నారు.ఉద్యమంలో సీఎం కేసీఆర్ తన పదవులను గడ్డి పోచవలే త్యాగం చేశాడన్నారు.అమరుల త్యాగాలు ఎప్పటికీ కళ్ళముందు నిలిచేలా హైదరాబాదులో అమరుల స్మారక చిహ్నం ఏర్పాటు చేశారన్నారు.తెలంగాణ ఏర్పాటైన 9 సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావుల నాయకత్వంలో ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ శ్రమించి రాష్ట్రాని గణనీయంగా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించి నాటి దుస్థితిని నేటి అభివృద్ధిని వివరించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాతనే 1969 తొలి ఉద్యమ అమరులకు, కెసిఆర్ నాయకత్వంలో జరిగిన మలి ఉద్యమ అమరులకు గౌరవం లభిస్తుంది.అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పరిపాలన సాధించేందుకు సెక్రటేరియట్ ముందు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అమరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్, డిఆర్‌ఓ లక్ష్మి కిరణ్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, జెడ్పి వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, వివిధ మండలాల జడ్పిటిసిలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ బీజేపీకి మింగుడు పడడం లేదు

తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నా కాంగ్రెస్, బీజేపీకి అధికార దాహం పట్టి మింగుడు పడడం లేదని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం దశబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించే కార్యక్రమాన్ని మున్సిపల్ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలకు అధికారం తప్ప ప్రజా సంక్షేమ అవసరం లేదని ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. దశబ్ది ఉత్సవాలు ప్రజలు ఎంతో గౌరవంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ ఉత్సవాలు కాంగ్రెస్కు బిజెపి పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కౌన్సిల్యాదేవి, గజ్వేల్ ఏసిపి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, తాసిల్దార్ బాలరాజు, పి ఆర్ డిప్యూటీ జయంతి కుమార్, ఆర్ అండ్ బి డిప్యూటీ బాల ప్రసాద్, ఫారెస్ట్ అధికారి కిరణ్, సిఐ వీరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, మేనేజర్ బాలకృష్ణ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతులతో ఐటీ టవర్ నిర్మాణం

ఏజెన్సీ ఐటీ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



నవతెలంగాణ కొండపాక

అధునాతన పద్ధతులతో 80 టవర్ నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభించుకున్నామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. గురువారం ఐటీ టవర్ నిర్మాణ ఏజెన్సీ కంపెనీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక యువతకు ఐటి ఉద్యోగాలు అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన ప్రాజెక్టు ఐటీ టవర్‌ను రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారని గుర్తు చేశారు. ఐటి ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అత్యంత అధునాతన పద్ధతిలో అతి స్వల్ప కాలంలో భవనం నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఐటి టవర్ సివిల్ పనులు నిర్వహణలో భాగంగా వాటర్ సప్లై, ఎలక్ట్రిసిటీ పెసిలిటి గురించి చర్చించారు. మిషన్ భగీరథ వాటర్ ను 1లక్ష లీటర్ సామర్థ్యం గల సంపును నిర్మించున్నం సంపులోకి ఎలాంటి కొరత లేకుండా నీటిని అందించాలని మిషన్ భగీరథ ఎస్ సి కి పోన్ ద్వారా తెలిపారు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్ లో ప్రతిది సరిచూసుకోవాలి. సరిపడినంత జనరేటర్ ను కూడా అమర్చుకోవాలి. సెక్యూరిటీ, సూపర్ వైజర్లు, స్వీపర్లు అందరిని సమకూర్చుకోవాలని ఐటి టవర్ ప్రాంతం మొత్తం పరిశు భ్రంగా ఉంచాలన్నారు. నిర్వహణలో అన్ని సదుపాయాలు కల్పించి సాఫ్ట్ వెర్ కంపెనీలకు కార్యాలయాన్ని అందజేయాలని టిఎస్ఐఐసి, నిర్మాణ ఏజెన్సీలకు తెలిపారు. సమావేశంలో టిఎస్ఐఐసి జోనల్ మెనేజర్ మాదవి, ఆర్ఎన్ కనస్ట్రక్షన్స్ బాపినీడు, సాప్ఫైర్ కంపెని ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ



నవ తెలంగాణ మిరు దొడ్డి

అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాజీ జిల్లా జేఏసీ చైర్మన్ పాపయ్య, సిద్దిపేట జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు వరమేశ్వర్ అన్నారు. అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎంతోమంది ప్రాణాలను త్యాగం చేయడం జరిగిందన్నారు. అమరుల త్యాగాలను మర్చిపోకుండా కొండాపూర్ గ్రామంలో స్థూపాన్ని నిర్మించుకోవడం హర్షనీయమన్నారు. రాబోయే తరానికి తెలంగాణ అమరవీరులు చేసిన ప్రాణ త్యాగానికి ప్రతీకగా స్థూపం నిలుస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధి తో పాటు అన్ని వర్గాల ప్రజల లబ్ది కోసం ఏర్పడిన రాష్ట్రంలో వారి త్యాగాలను స్మరించుకుంటూ అమరుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, టీఎన్జీవో జిల్లా నాయకుడు విక్రం రెడ్డి, సీనియర్ జర్నలిస్టు రంగాచారి, అంజయ్య ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఏఎంసీ చైర్మన్ సత్యానారాయణ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఒలంపిక్‌డే రన్ విజయవంతం


నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ స్పోర్ట్స్ హబ్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు శివ, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రంజిత్, కరాటే అసోసియేషన్ సభ్యులు నరేష్, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు జిలాని ఇతర సభ్యుల ఆధ్వర్యంలో 37వ ఒలింపిక్ డే రన్ గురువారం స్థానిక ప్రజ్ఞా గార్డెన్ నుండి మహతీ ఆడిటోరియం వరకు నిర్వహించారు. ఒలింపిక్ డే రన్ జ్యోతి ప్రజ్వలన చేసి జండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్




కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పీటీసీ మల్లేశం, కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ గారు లిబలింపిక్ డే రన్ టీషీర్ట్స్‌కు స్పాన్సర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయుద్దీన్,కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు,మునిసిపల్ వార్డ్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ యువ నాయకుడు సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ గుప్త,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మతీన్ కొమరవెల్లి ప్రవీణ్,సంపత్, బొజ్జ రవి, వినయ్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు, గజ్వేల్ లోని క్రీడా సంఘాలు, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘాలు,రాష్ట్రపతి అవార్డు గ్రహీత బోయిన నర్సింలు,కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు శివ, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, గజ్వేల్ వాకర్స్, రన్నర్స్, క్రీడాకారులు,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

టీఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లుకు పరామర్శ



నవ తెలంగాణ - సిద్దిపేట: టీఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు తల్లి కమలమ్మ ఆదివారం పరమపాదించగా జెడ్పిటిసిలు, నవ తెలంగాణ సిబ్బంది గురువారం ఆయనను పరామర్శించారు. కమలమ్మ చిత్రపటానికి జెడ్పిటిసిలు మల్లేశం, యాదగిరి, నవతెలంగాణ ఉమ్మడి జిల్లా మేనేజర్ రేవంత్ కుమార్, సిద్దిపేట డివిజన్ ఏడివిటీ యాదగిరి, జిల్లా స్టాఫర్ శ్రీనివాసు లు పూలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అమరుల త్యాగం మరవరానివి



నవతెలంగాణ -దౌల్తాబాద్: అమరుల త్యాగం మరవరాదని ఎంపీపీ గంగాధరి సంధ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల చిత్రపటానికి పువ్వులు వేసి మౌనం పాటించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో సభను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పాటు కోసం 12 వందల మంది బలిదాన త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. అమరవీరుల త్యాగాన్ని యావత్తు తెలంగాణ ప్రజలు మరవరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఇప్ప లక్ష్మి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్ , ఎంపీటీసీలు ఆది వనిత బోటిక తిరుపతి యాదవ్, మల్లేశం, దౌల్తాబాద్ బిఆర్ఎస్ నాయకులు దయాకర్, మండల అభివృద్ధి అధికారి రాజేష్ కుమార్ ఎం పి ఓ గఫూర్, బాల్ రాజు తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దమ్ముంటే జాతీయ హెూదా కోసం కొట్లాడండి



తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణలో ప్రాజెక్టు కాళేశ్వరానికి జాతీయ హెూదా కల్పించాలని బిజెపి, కాంగ్రెస్ నాయకులు కొట్లాడాలని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి మినీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించాల్సిన కాంగ్రెస్ బిజెపి నాయకులు సిగ్గుమాలి ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో జరిగే అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తెచ్చేలా పోరాటం సాగించాలని సూచించారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని దాని మూలంగానే రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్ష పదవి, బండి సంజీవ్ కు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే మీ పదవులు వచ్చేది కావని ఆయన అన్నారు. కెసిఆర్ పుణ్యాల పదవులు అలంకరణ చేసుకొని ఇప్పుడు దశాబ్ది ఉత్సవాలను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి పంగ మల్లేశం, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్,కౌన్సిల్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, చందు, రహీం, గుంటూకు శిరీష రాజు, చందన రవి, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, శ్యామల మల్లేశం, లక్ష్మి కిషన్ రెడ్డి, మర్యంటి వరలక్ష్మి కనకయ్య, అర్చన శివకుమార్, గోపాల్ రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్య, సహిన సమీర్, అత్తిలి శ్రీనివాస్, అల్వాల బాలేష్, మామిడి విద్యా రాణి శ్రీధర్, కూరాకుల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఉమర్, సలీం, నంగునూరు విజయలక్ష్మి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడియారం స్వామి చారి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతాం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి విమర్శించారు. గురువారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 84 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 83 వసంతాలు పూర్తి చేసుకొని 84 వ వసంతంలోకి అడుగు పెడుతుందనారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పేరు గొప్ప ఊరు దిబ్బ అనే విధంగా ప్రభుత్వ ఈ విధానాలు ఉన్నాయన్నారు. రైతులను విద్యార్థులను యువకులను ఇబ్బందులకు గురిచేసే పనులు కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనులు చేయాలని హితవు పలికారు. రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల పేరుతో విద్యార్థులను యువకులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. నోటిఫికేషన్లు పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. దేశంలో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రణలో లేకుండా పోయాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే నియంత్రణలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో రెండు ప్రభుత్వాలకు ఈ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు ఈ కార్యమంలో కన్వీనర్ పశ్చిమట్ల రవీందర్ గౌడ్, నాయకులు పచ్చిమట్ల మనోహర్ గౌడ్, గట్టు మల్లేష్, పూదరి రవీందర్ గౌడ్ , దుద్దెడ రాజేష్, మునిగంటి శ్రీనివాస్, గడిపె సుజిత్, గుళ్ల సృజన్, అజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ పది తలలతో కూడిన దిష్టిబొమ్మ దహనం



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన దశబ్ది ఉత్సవాల్లో ప్రజల నుండి స్పందన కరువైందని, దశబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధన దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద టి పి సి సి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో దశబ్ది ఉత్సవాలు దగా అంటూ 10 తలలతో కూడిన కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన దశబ్ది ఉత్సవాలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ ఓడిపోతుందని భయంతోనే ఉత్సవాల పేరిట ప్రజల్లోకి వెళ్లారని, అయినా కూడా ప్రజలు ఆ పార్టీని పట్టించుకోవడంలేదని , ఆ పార్టీ పతనం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరిపల్లి చంద్రం, గంప మహేందర్ , మార్క సతీష్ గౌడ్, నాయిని నరసింహారెడ్డి, శాబుద్దిన్, దాస అంజయ్య, ముద్దం లక్ష్మి, బైరీ సాయి, వెంకట్, గయాజుద్దీన్, బర్మా రామచంద్రం, బిక్షపతి, మిట్టపల్లి గణేష్, రాములు, పుల్లూరు కనకయ్య, రమేష్ , అజ్జు యాదవ్, బింగి యాదగిరి, మున్నా, ఫయాజ్, నర్సవ్వ, రజిత, దేవి రెడ్డి పాల్గొన్నారు.

అమరుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుంది

టీపీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

అమరుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని టీపీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా దశబ్ది దగా అనే కార్యక్రమాన్ని గజ్వేల్ లో నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను స్థానిక ఇందిరాపార్కు వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కృషితో తెలంగాణ రాష్ట్ర సాధనమైందని ఆయన తెలిపారు. అమరుల త్యాగం మరువలేనన్నారు. రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర ఎక్కడ లేదన్నారు. అమరుల త్యాగ ఫలితం పై కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తుందన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తూ దశబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023లో అధికారంలోకి రాగానే కెసిఆర్ జైలుకుపోవడం ఖాయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన కుటుంబాలను దేశ యువ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆదుకుంటామన్నారు. స్థానిక ఇంద్ర పార్క్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు జస్వంత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు నాయకులు వెళ్లి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, అజ్గర్, బూరుగుపల్లి కృష్ణారెడ్డి తో పాటు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
శుక్రవారం 23 జూన్ 2023

రాష్ట్ర సాధనలో అమరవీరుల సేవలు వెలకట్టలేనివి

ఎంపీపీ కొక్కుల కీర్తి



నవతెలంగాణ-కోహెడ : రాష్ట్ర సాధనలో అమరవీరుల సేవలు వెలకట్టలేనివని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుల స్థూప చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పిలుపు మేరకు అమరవీరులకు నివాళులర్పించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ఏర్పాటులో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తృణప్రాయంగా త్యాగం చేశారన్నారు. పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి కెసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, వైస్‌ఎంపీపీ తడకల రాజిరెడ్డి, ఎంపీవో సురేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రహీం, ఎంపీటీసీ ఖమ్మం స్వరూప, ఎంపీటీసీ జాగిరి కుమారస్వామి, కోనె శేఖర్, నాగసముద్రాల సర్పంచ్ తైదల రవీందర్, ఎంపీటీసీ కోంపెల్లి స్వప్న శశిధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో అమరుల చిత్రపటానికి నివాళి



నవతెలంగాణ జోగిపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం జోగోపేట హనుమాన్ చౌరస్తాలో తెలంగాణ అమరులు రాజు, రవీందర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు దుర్గేష్, చందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, నాయకులు చాపల వెంకటేశం, తుపాకుల సునీల్,అనిల్, ఉలువాల వెంకటేష్,ఖాజా పాషా,షకీల్, బిర్లా శంకర్, మహేష్ యాదవ్, సంతోష్,గోపాల్ పాల్గొన్నారు.

రూ. 50 లక్షల ప్రొసీడింగ్స్ అందజేసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి మండలంలో వివిధ అభివృధి పనుల కోసం జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి రూ.50 లక్షల వరకు ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణా రెడీ ప్రొసీడింగ్స్ వివరాలు తెలుపుతూ:- శాలిపేట రోడ్డు కల్వర్టు లకు, మోరం మన్ను కొరకు రూ.21 లక్షలు, జప్తి శివునూర్ గ్రామం కాస్య తాండా కల్వర్టు నిర్మాణం కొరకు 2 లక్షలు, శంఖాపూర్ గ్రామంలో మురికి కాలువల కోసం 6.5 లక్షలు, బోరు బావి కి 1.25 లక్షలు, శంఖాపూర్ తాండా లో మురికి కాలువల నిర్మాణం కోసం 3లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్సింగి లో సైన్స్ లాబ్ కోసం 4.50 లక్షలు, శేరిపల్లి లో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 2లక్షలు, వల్లభాపూర్ యాదవ సంఘానికి 7 లక్షలు, జాతీయ రహదారి నుండి వల్లభాపూర్ దారిలో కల్వర్టు నిర్మాణం కొరకు 1 లక్ష రూపాయలు జెడ్పీటీసీ నిధుల నుంచి మంజూరయ్యాయని తెలిపారు. అభివృధి పనులలో తాను ఎల్లప్పుడూ ముందుంజలో ఉంటానని, గతం లో కూడా అనేక అభివృధి పనులు చేయించానని, భవిష్యత్తు లో కూడా ఇంకా అభివృధి పనులు చేయిస్తానన్నారు. నిధుల మంజూరు కొరకు సహకారం అందించిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి, జెడ్పీటీసీ చెర్మన్ హెమలతా శేఖర్ గౌడ్‌లకు ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, ఎంపీటీసీ సత్యనారాయణ, సొసైటీ మాజీ ఛైర్మన్ తౌర్యా నాయక్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

25న హ్యాండ్ బాల్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల క్రీడా మైదానంలో బెజ్జంకి హ్యాండ్ బాల్ అసోసియేషన్ అద్వర్యంలో ఈ నెల 25న మానకొండూర్ నియోజకవర్గ స్థాయి హ్యాండ్ బాల్ క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్టు నిర్వహకులు లింగాల వెంకటేశ్ తెలిపారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయనున్నామని, ఆసక్తిగల క్రీడాకారులు తమ వివరాల నమోదుకు 9550020092, 9014397661 పోన్ నంబర్లను సంప్రదించాలని వెంకటేశ్ తెలిపారు.

బాధిత కుటుంబాన్నిప్రభుత్వం అదుకోవాలి

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-మిరుదొడ్డి



వీధి కుక్కల దాడిలో పది మేకలు చనిపోయి నష్టపొయిన సొమగల్ల యాదయ్య, బాస్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు నాలుగు లక్షలను ఖర్చు చేసి మేకలను పెంచుతూ జీవనం సాగిస్తున్న క్రమంలో ఇటీవల కుక్కలు దాడి చేసి పది మేకలను చంపేశాయన్నారు. నష్టపోయిన కుటుంబానికి మేకల షెడ్‌ను మంజూరు చేయాలని ఎపిఓ కొండల్ రెడ్డికి విన్నవించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ది రాజు, సుకూరి ప్రవీణ్, పి.కిరణ్, స్వామి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎరువుల, విత్తనాల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ప్యాక్స్ ఛైర్మెన్ పేర్యాల దేవేందర్ రావు

నవతెలంగాణ-కోహెడ



రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దేవెందర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ దుకాణ సముదాయాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని సర్పంచ్ పెర్యాల నవ్య దెవేందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన ఎరువులను తప్పక వాడాలని అవసరమైతే వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అన్నవేని కనుకయ్య, మ్యాకల చంద్రశేఖర్‌రెడ్డి, వెల్దండి సతీష్, ఎడబోయిన సత్తయ్య, ఓరుగంటి అశోక్‌రెడ్డి, తైదల రవీందర్, బోలుమల్ల చంద్రయ్య, ఉపసర్పంచులు యాద అశోక్, వార్డు సభ్యులు గడ్డం రాజవ్వ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బండారి బాలరాజు, పాలకవర్గ సభ్యులు మ్యాకల సురేందర్, జెరిపోతుల మనెమ్మ, గుండ తిరుపతి, బానోతు బాలు, గొంటి లక్ష్మయ్య, బద్దం కొండల్ రెడ్డి, బొబ్బల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచులు దొమ్మాట జగన్ రెడ్డి, కర్ర రవీందర్,పిల్లి రాజయ్య, కొయ్యడ పర్శరాములు, మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, లోనే మల్లేశం,పెర్యాల లక్ష్మణ్‌రావు, పాము శ్రీకాంత్, ముంజ సంపత్, ముంజ రమేష్, పొన్నం అంజయ్య, ఫ్యాక్స్ సీఈవో ముంజ మల్లికార్జున్, వట్టిపెల్లి రవీందర్‌రెడ్డి, బబ్బురు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, పెసరు సుధాకర్, బస్వరాజు రాకేష్, తేలు యాదగిరి, లింగాచారి, ఆరే జగదీష్, రాజయ్య రాములు, తదితరులు పాల్గొన్నారు.

వర్చువల్ పద్ధతిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం

ప్రారంభించనున్న హైకోర్టు చీఫ్ జస్టిస్

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : రాష్టంలోని 17 జిల్లాలలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ శుక్రవారం ఉదయం 9.45 గంటలకు వర్చువల్ పద్దతిలో హైదరాబాద్‌లోని హైకోర్టు సెంట్రల్ హాల్ నుంచి ప్రారంభిస్తారని ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి లక్ష్మి శారద గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హై కోర్టు జడ్జి జస్టిక్ నవీన్ రావు, హై కోర్టు జడ్జి అండ్ మెదక్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి సుమలత పాల్గొంటారని ఆమె తెలిపారు.

ఎంఆర్పీఎస్ జిల్లా సదస్సుకు తరలిరావాలి

నవతెలంగాణ-చిన్నకోడూరు : అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదం తెలుపుతామని మాట ఇచ్చిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు 4 సంవత్సరాలుగా షెడ్యూల్ కులాలను మోసం చేస్తున్న క్రమంలో ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరైతూ జూన్ 25న సిద్దిపేటలో జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ కోరారు.

అక్బర్ పేట- భూంపల్లి మండలం ఫిషర్మెన్ అధ్యక్షునిగా బోయిన చంద్రశేఖర్ నియామకం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : బేగంపేట గ్రామానికి చెందిన అన్నబోయిన చంద్రశేఖర్‌ను అక్బర్ పేట-భూంపల్లి మండల ఫిషర్మేన్‌గా నియమిస్తూ.... గురు వారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతిలతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరు వెంకటస్వామి గౌడ్, మహిళ నాయకురాలు సుమలత, అశోక్, పంజా మహేందర్, ముమ్మ గౌడ్, నరసింహులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాజుల రమేష్, చందు గ్రామ అధ్యక్షుడు, వేల్పుల యాద గిరి ముదిరాజ్, వడ్ల ప్రభాకర్, అభిద్, తిప్పన బోయిన స్వామి, పాల్గొన్నారు..

మోడీ పాలన దేశానికే ఆదర్శం

నవతెలంగాణ ఐడిఏ బొల్లారం



మోడీ పాలన దేశానికే ఆదర్శంగా ఉందని బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ప్రధాని నరేంద్ర మంత్రి 9 సంవత్సరాల పాలన, పేదల సంక్షేమం గురించి వినాయక నగర్ కాలనీ ఇంటి ఇంటికి స్టికర్ అంటించి నరేంద్ర మోడీ చేసిన పనులను తెలియచేశారు. ఇంకొకసారి ప్రధానమంత్రికి అవకాశం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గవర్నమెంట్ రావాలని, అందరి సహకారం కావాలని చేతులు జోడించి ఒకసారి అవకాశం కోరడం జరిగింది. కార్యక్రమంలో బొల్లారం 62 63 భూత అధ్యక్షులు పాల్గొనడం బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు శిథిల భవనం నుంచి ప్రాథమిక పాఠశాల తరలింపు









నవతెలంగాణ - నార్సింగి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న మన ఊరు మన బడి పథకం నిర్వీర్యం అవుతుంది. నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం చాలా కాలంగా శిధిలావస్థలో ఉంది. ఐదుగురు ఉపాధ్యాయులతో దాదాపు రెండు వందల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ఈ పాఠశాలలో నిత్యం పైకప్పు ఊడి పడుతుంది. అదృష్టవశాత్తు ఇప్పటివరకు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. పాఠశాల శిథిలావస్థకు చేరడం, పెచ్చులు ఉండడం చూసి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు రెండు రోజుల క్రితం జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. నార్సింగి ఎస్ఐ నరసింహులు వారిని సముదాయించడంతో తగ్గారు. గురువారం పాఠశాలకు చేరుకున్న మండల విద్యాధికారి బుచ్యా నాయక్‌ను గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, జడ్పిటిసి కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు ఆకుల సుజాత, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, ఉపాధ్యాయులు పాఠశాల పరిస్థితిని వివరించారు. శిథిల భవనంలో విద్యార్థులకు బోధించడం సరికాదని ఏదైనా ప్రమాదం జరిగితే నష్టం జరుగుతుందని పాఠశాలను వెంటనే వేరే చోటకు తరలించాలని డిమాండ్ చేశారు. జడ్పిటిసి, సర్పంచ్, ఎంపీటీసీలతోపాటు ఎంఈఓ నాయక్ ముందుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తరలించాలని భావించగా, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఎస్ఎంసి చైర్మన్ బాఖర్ పాష అందుకు నిరసన తెలిపారు. ఉన్నత పాఠశాల భవనంలో ఇంటర్ కాలేజీని కూడా నడుపుతున్నారని, తమ పాఠశాలలో దాదాపు ఐదు వందల వరకు విద్యార్థులు ఉన్నారని, కొత్తగా అడ్మిషన్లు కూడా చాలా జరుగుతున్నాయని, తమకే తరగతి గదులు, బెంచీలు సరిపోవడం లేదని, మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వస్తే చాలా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అక్కడి నుంచి వేనుదిరిగిన ఎంఈఓ, నాయకులు ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో అదనంగా ఉన్న గదులలో పాఠశాలను తరలించాలని, పాత పాఠశాలకు దగ్గరగా ఉన్నందున పిల్లలకు సౌకర్యంగా ఉంటుందని నిర్ణయించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను పాఠశాల నిర్మాణం కొరకు రూ. 52 లక్షలు మంజూరు చేయించానని, పాఠశాలను వెంటనే తరలించి పాత భవనం స్థానంలో నూతన భవనం నిర్మింప చేస్తానని, అవసరమైతే ఇంకా నిధులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలను తరలించడంపై హర్షం వ్యక్తం చేశారు.

కేసీఆర్ పాలనలో పాఠశాలలు అభివృద్ధి

బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

కేసీఆర్ పరిపాలనలో పాఠశాలలు అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడక గ్రామంలో మండల బీఆర్ఎస్వి అధ్యక్షుడు బండి శ్రీకాంత్ అధ్యక్షతన సర్పంచ్ బైరి హంసకేతన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి ఆత్మీయ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉమ్మడి రాష్ట్రంలో చదువుకోడానికి సరైన వసతులు ఉండేవి కావు, నాటి పది జిల్లాల తెలంగాణలో 9 గురుకుల పాఠశాలలు ఉంటే నేడు రాష్టం ఏర్పడిన అనంతరం కేసీఆర్ నేతృత్వంలో 1002 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత నాటి హైదరాబాద్ రాష్ట్రానికి రెండు మెడికల్ కళాశాలు ఉంటే, ఆంధ్రలో విలీనమైన తదుపరి 60 ఏళ్ల ఆంధ్ర వారి పాలనలో మూడు మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసి,



మొత్తానికి ఉమ్మడి రాష్ట్రంలో కేవలం ఐదు మెడికల్ కళాశాల ఉండేవని కానీ ఇప్పుడు 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా 8350 మంది విద్యార్థులకు సీట్లు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్య, ఉప సర్పంచ్ మోత్కు రవి, నియోజవర్గ బీఆర్ఎస్వి అధ్యక్షులు పయ్యావుల శ్యామ్, జిల్లా నాయకులు రెడ్డి యాదగిరి, పడిగే ప్రశాంత్, గ్రామ కమిటీ అధ్యక్షులుగా పోచంపల్లి సంజీవ్ కూర్మ నరేష్ , కందుల మల్లేశం, నాయకులు రాకేష్, రమేష్, వంశీ, బాలకిషన్, సంజీవ్, నరేష్, వెంకట్, అమర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపీ

నవ తెలంగాణ- దౌల్తాబాద్

ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన దౌల్తాబాద్‌తో పాటు పలు గ్రామాలలో మహారాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం జిల్లా కార్యదర్శి సభ్యులు నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో నర్సింలు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి గరీఫ్ కళ్యాణ్ అన్న యువజన ద్వారా 20 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం పంపించడం



జరిగింది, ఆవాస్ యోజన ద్వారా మూడు కోట్ల పేదలకు 11.8 కోట్ల గృహాలను నిర్మాణం చేయించడం జరిగిందన్నారు . రైతు సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల బోరింగ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొడకండ్లలో అవినీతి రాజ్యమేలుతోంది

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



అధికారులు నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అవినీతిపరులు కొడకండ్లలో రాజ్యమేలుతున్నారని గ్రామ యువకులు పెద్దలు ఆరోపించారు. ఈ విషయంపై గ్రామ సభలో తీర్మానించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నారు అయినప్పటికీ గ్రామంలో సమస్యలు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. గ్రామ సెక్రెటరీ, సర్పంచ్, ఎంపీటీసీలకు, చెప్పి సమస్యలు పరిష్కారానికి స్వస్తి పలకాలని గ్రామస్తులు యువకులు కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో డిపిఓ, ఎంపీడీవో, గడ అధికారి ముత్యంరెడ్డి, దృష్టికి తీసుకువెళ్లారు.అధికారుల నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా చెరువు నల్లమట్టి ఇతర దేశాలకు తరలిస్తున్నారు.గ్రామసభ నిర్వహించినప్పుడు ప్రజాప్రతినిధులను అభివృద్ధి పనులు మీరు ఏం చేశారని,ఎవరికి పర్మిషన్ ఇచ్చారని గ్రామస్థులు నిలదీశారు. అన్ని గ్రామాలలో బతుకమ్మకు మెట్లున్నాయని, గ్రామంలో మెట్లు కట్టి, గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. .గ్రామ సెక్రెటరీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని గడాధికారి ముత్యం రెడ్డి,ఆర్డీవో విజయేందర్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్లామన్నారు. గ్రామ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారానికి నాంది పలకాలని గ్రామస్తులు యువకులు కోరుతున్నారు.

ఉత్సవాలతో ప్రజాధనం వృథా

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి

నవ తెలంగాణ జహీరాబాద్



టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాలతో ఆ పార్టీ ప్రచారమే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నడుపుతున్న డి ఆర్ ఎస్ నాయకులు ఇచ్చిన హామీలు మరిచి దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృథా చేస్తున్నారని తెలిపారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, డబుల్ బెడ్‌రూమ్, పేదలకు ఉచిత నిర్బంధ విద్య, రైతు రుణమాఫీ, ధరణితో ఇబ్బందులు, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, పేదలకు 108 ఉచిత అంబులెన్స్ కల్పించిన తరువాత దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బక్కు కిషన్, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఎంపీపీ ఉప అధ్యక్షులు రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజామియా, జాఫర్, తహరా బేగం, హనుమంత రెడ్డి , మల్లికార్జున్, శేఖర్, కల్లెం నర్సింలు సర్పంచులు కౌన్సర్ లు యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి



నవతెలంగాణ జోగిపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ప్రవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జోగిపేట పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని తెలిపారు. స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో చాలామంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ విద్యార్థి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అరుణ్ ,కార్తీక్ ,విష్ణువర్ధన్ ,మహిపాల్ పాల్గొన్నారు.

అరులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్సుయాత్ర కరపత్రం విడుదల



నవతెలంగాణ-సదాశివపేట

నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, పట్టణంలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అరులైన పేదలకు తక్షణమే కేటాయించాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక డిమాండ్ చేసింది. బస్సుయాత్ర ఈ నెల 25వ తేదీన సంగారెడ్డి పట్టణానికి చేరుకుంటుందని, పేదలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గురువారం యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని సీఐటీయూ ఆఫీసులో ప్రజాసంఘాల నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎన్ మల్లేశం శ్రీనివాస్ మోహన్ చారి రాము సురేష్ పాల్గొన్నారు.

భారతీనగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి



నవతెలంగాణ రామచంద్రాపురం

భారతీ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ గురువారం కార్పొరేటర్ సింధు ముఖ్యమంత్రి కేసీఆర్ కు వినతి పత్రం మర్పించారు. పటాన్చెరులో మల్టీపర్పస్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు భారతి నగర్ కార్పొరేటర్ సింధు తమ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నవించారు. సుమారు 1200 మంది బిహెచ్ఇఎల్ రిటైర్డ్ నాన్ పెన్షన్ ఉద్యోగులకు ఆసరా పెన్షన్లు మంజులు, ఎంఎంటీఎస్ విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన పేదలకు డబుల్ బెడ్ రూమ్ మంజూరు, విద్యుత్ నగర్, మాక్స్ సొసైటీ, అన్నమయ్య ఎంక్లేవ్ మరియు బిహెచ్ఇఎల్ కంపెనీ గుండా ఓపెన్ డ్రైనేజీ కాలువ పారుతున్నందున విద్యుత్ నగర్ ప్రాంతంలో ఒక ఎస్ టీ పి ప్లాట్ ను ఏర్పాటు చేయాలని, ఎల్ఐజి ఎంఐజి కాలనీవాసుల సౌకర్యార్థం ఒక మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించుటకు నిధులు మంజూరు చేయాలని, చాలా కాలంగా పెండింగ్లో ఉన్న మ్యాక్ సొసైటీ మరియు విద్యుత్ నగర్ కు ఫైనల్ లేఅవుట్ అప్రూవల్ ఇవ్వగలరని వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు.

దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించిన తాండూర్ ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఝరాసంగం

మండలం పరిధిలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గురువారం తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు పుణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం జ్యోతిర్లింగాల వద్ద మహా రుద్రాభిషేకం, మంగళ హారతి నిర్వహించారు, అనంతరం దత్తాత్రేయ, శ్రీఅనసూయ, అత్రి మహాముని, పంచ వృక్షాల ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, వారికి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ శిఖామణి అవధూత గిరి మహారాజ్, డాక్టర్ మహంత్ సిద్దేశ్వర స్వామి పూలమాల శాలువలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆశ్రమంలో వరుణయాగం

వర్షాలు సమృద్ధిగా కురువాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ఆశ్రమ ఆవరణంలోని రేణుక మాత ఆలయంలో దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్టు తరఫున అవధూత గిరి మహారాజ్ సిద్దేశ్వర స్వామి వరుణయాగం నిర్వహించారు.

అమరుల దినోత్సవానికి ఆదరణ కరువు

- తూతూమంత్రంగా జరిగిన అమరవీరుల దినోత్సవం



నవ తెలంగాణ పుల్కల్

ఈ నెల రెండవ తేదీ నుంచి 22వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆచరణలో మాత్రం గత 20 రోజులుగా పుల్కల్ ఉమ్మడి మండలంలో తూతూ మంత్రంగా సాగింది. చివరి రోజు గురువారం పుల్కల్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉండగా కేవలం ఏడుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడం విశేషం. అదీ అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలే హాజరయ్యారు. ఏడుగురు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారుల తో కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పుల్కల్ ఎంపీడీవో మధు లత మండల అధ్యక్షురాలు చైతన్య విజయభాస్కర్ రెడ్డి ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ చంద్రారెడ్డి అధ్వర్యంలో సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ ఐడిఏ బొల్లారం

సీఎం కేసీఆర్ పటాన్ చెరువు పర్యటన సందర్భంగా కొల్లూరులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభోత్సవం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శంకుస్థాపన సందర్భంగా బీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీగా బీఆర్ఎస్ శ్రేణులు 5 బస్సులు, 50 కార్లలో 500మంది ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి, బొల్లారం మున్సిపల్ బి.అర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు వి.హన్మంత్ రెడ్డిలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ లో పెద్ద ఎత్తున జై తెలంగాణ నినాదాలతో హొరెత్తించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, రాధ, చంద్రయ్య, కో ఆప్షన్ సభ్యులు మునీర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, రాజు(మాజీ ఎంపీటీసీ), రాజ్ గోపాల్ (బొల్లారం మున్సిపల్ బి.అర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు),సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చక్రపాణి బొల్లారం మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ బి. సి. సెల్ అధ్యక్షులు), దిననాథ్, రాజారామ్, వెంకటయ్య, లక్కన్, తివారి, ఉద్యనంద్, సత్యనారాయణ, చిన్నా, వెంకట్, శైలేష్, నర్సింహా, ఆటో యూనియన్ నాయకులు, "మా అంభి మహిళా సేవా సమితి" ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరవలేనివి



నవతెలంగాణ -జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది విద్యార్థులు మేధావులు ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, అమరుల త్యాగాలు మరువలేనివని ఎంపీడీవో సుమతి అన్నారు. గురువారం స్థానిక సమావేశ మందిరంలో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ప్రభుత్వపరంగా అమరుల త్యాగాలను జ్ఞాపకం చేసుకుంటూ ప్రమాణ పత్రాన్ని చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సంధ్యారాణి, జానకిరామ్ లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.